# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

శనివారం, జనవరి 04, 2025 | సంపుటి - 20 | సంచిక 98 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.










## అల్లు అర్జున్‌కు ఊరట

**సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు**


హైదరాబాద్ : సినీనటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ. 50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. 2

## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

**ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత**



హైదరాబాద్ : తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. 2




## పక్కాగా మంచినీటి వ్యవస్థ

### రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్

**ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం**

**పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు**

**జలమండిలి సమావేశంలో సిఎం రేవంత్ దిశానిర్దేశం**

హైదరాబాద్ : ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్‌ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం హైదరాబాద్ జలమండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

మిగతా 2లో

రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా భవిష్యత్ ప్రణాళిక ఉండాలని దిశానిర్దేశించారు.



## సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్ : సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. 2

## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

### రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం



**ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎ-లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు.**

న్యూఢిల్లీ : ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఎ-లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన

మిగతా 2లో

## రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

**రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్**




హైదరాబాద్ : కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. 2

## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

**పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు**

**బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు**

**కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా**



హైదరాబాద్ : అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని... పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. 2

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

**క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి**

**క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు**



హైదరాబాద్ : తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు-లలెల గోపీచంద్, బ్యాడ్మింటన్

మిగతా 2లో

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

**సంపద సృష్టించడం..ప్రజలకు పంచడమే ధ్యేయం**

**దత్తపీఠం దర్శించుకున్న సిఎం చంద్రబాబు నాయుడు**



**2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.**

విజయవాడ : విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి.. తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'స్వామిజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సచ్చిదానంద స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి.

మిగతా 2లో

## త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు

**180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు**

**అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు**

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్**



న్యూఢిల్లీ : త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారాయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. 2లో

# అల్లు అర్జున్‌కు ఊరట

'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్యథియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ÷ూష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా. ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి.. రాష్టాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను' అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. 'కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మ యోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## భట్టి పర్యటనలో జగ్గారెడ్డి డుమ్మా

### గ్రూపు విభేదాలు రాజుకుంటున్నాయని సర్వత్రా చర్చలు

హైదరాబాద్ : సంగారెడ్డిలో జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఐఐటీ ఐదరాబాద్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమానికి భట్టి హాజరయ్యారు. అయితే సంగారెడ్డి జిల్లాలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా ముందుండే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సదరు మీటింగ్‌కు డుమ్మా కొట్టడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. జగ్గారెడ్డి మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ వర్గాల్లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది. హైదరాబాద్ ఐఐటీలో ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకున్న కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి హాజరయ్యారు. అయితే ఈ ప్రోగ్రామ్‌కు జగ్గారెడ్డి మాత్రం అటెండ్ కాలేదు. దీంతో ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఇదే హాట్ టాఫిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు ముమ్మరమయ్యాయని, సీఎం పదవి కోసం భట్టితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా కొద్ది రోజుల నుంచి పావులు కదుపుతున్నారని కాంగ్రెస్ నేతలే బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన జగ్గారెడ్డి అందుకే సదరు కార్యక్రమానికి హాజరు కాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తనకు రెండో పవర్ సెంటర్‌గా ఎవరు ఉండొద్దనే కోణంలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే జగ్గారెడ్డిని అటెండ్ కాకుండా అడ్డుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మునుముందు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయోనని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

## పాతబస్తీలో మెట్రో పనులు షురూ

### 7న బాధితులకు పరిహారం పంపిణీ

హైదరాబాద్ : పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి అవసరమైన క్షేత్రస్థాయి పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్), రెవెన్యూ అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా మెట్రో ఏర్పాటు కోసం ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించే కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకొచ్చారు. సమ్మతి లేఖలు ఇచ్చిన వారికి ఈ నెల 7న హైదరాబాద్ కలెక్టరేట్‌లో పరిహారం చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పనులను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తోంది. రూ.2,741 కోట్లతో ఈ కారిడార్‌ను పూర్తి చేసేందుకు సిద్ధమైంది. దారుల్‌షిఫా, ఆలిజాకోట్ల, హరిబౌలి, మీర్ మోమిన్‌దైరా, లాల్‌దర్వాజా మోడ్, ఆలియాబాద్ జెండా, ఫలక్‌నుమా మీదుగా చేపడుతున్న నిర్మాణంలో 1,100 ఆస్తులు కోల్పోతున్నట్లు హెచ్‌ఏఎంఎల్ అధికారులు గతంలోనే ప్రకటించారు. వీటికి సంబంధించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఆస్తులు కోల్పోతున్న వారికి గజానికి రూ.81 వేలు ఇస్తున్నట్లు ఇటీవల హెచ్‌ఏఎంఎల్, రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీనికి అంగీకరించే వారు రసూల్‌పురాలోని మెట్రో భవన్‌కు వచ్చి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసుకోవాలని సూచించారు. దీంతో పాత బస్తీలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు పది రోజులుగా మెట్రో భవన్‌కు తరలివెళ్తూ ఆ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు 189 ఆస్తులకు సంబంధించి యజమానులు సమ్మతి లేఖలు ఇచ్చినట్లు ఓ అధికారి తెలిపారు. మరో నాలుగు రోజుల్లో 300 మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు, ఎంపీ చేతుల మీదుగా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన మరుసటి రోజు నుంచే పాత బస్తీలో కూల్చివేతలు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హెచ్ ఏఎంఎల్ అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి విడతలో 50 మందికి కలెక్టరేట్‌లో చెక్కులు పంపిణీ చేసి, మిగతా వారికి మెట్రోభవన్‌కు పిలిచి అందజేయనున్నారు. చెక్కులు తీసుకున్నవారి ఆస్తులను వరుసగా తొలగించనున్నారు.

## మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

హైదరాబాద్ : హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా మంచినీటి వ్యవస్థ

నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్‌ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. ల్గ÷దరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశిరచిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయారు చేయించాలని చెప్పారు. ఒజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు

తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పు-లలెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

## రాబోయే ఐదేళ్లలో కాలుష్య రహిత నగరంగా ఢిల్లీ :నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జనవరి 3 (ఆర్ఎన్ఎ): రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. దేశ రాజధాని రవాణా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు. గత నవంబర్ నుంచి ఢిల్లీలో కాలుష్య స్థాయి ఎక్కువగానే ఉన్నది. కాలుష్యాన్ని తగ్గించేందుకు పలు చర్యలు తీసుకోవడంతో పాటు ఢిల్లీలో బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ కార్లను రెండుసార్లు నిషేధించారు. ఇటీవల గాలి నాణ్యత సూచీ 350 వరకు చేరింది. కమీషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3 కింద ఆంక్షలు మళ్లీ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కార్లపై మరోసారి నిషేధం విధించే అవకాశం ఉంది. అయితే, ఢిల్లీలోని వాతావరణ కాలుష్యానికి కారణాల్లో వాహనాలు ఉద్గారాలు సైతం ఒకటి. ఢిల్లీ రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు రూ.12,500కోట్ల పెట్టుబడిని కేంద్రమంత్రి తెలిపారు. అదనంగా రూ.12500 కోట్ల సీఆర్ఐఎఫ్ ఫండ్‌ని సైతం ప్రకటించారు. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడానికి రహదారుల మంత్రిత్వ శాఖ ఏయే ప్రాజెక్టులను ప్రారంభించబోతుందో ఆయన వివరించారు. వాయు కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌లతో ఢిల్లీ ఇబ్బందులపడుతుందని.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఢిల్లీని ఆయా సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. ఢిల్లీలోకి ప్రవేశించే వాహనాల ఒత్తిడిని తగ్గించేందుకు కొత్త రోడ్డు ప్రాజెక్టులు ఎంతో దోహదపడుతాయన్నారు. కాలుష్యాన్ని క్లీన్ ఎనర్జీ ద్వారా తగ్గించనున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యంలో 40శాతం శిలాజ ఇంధనాల వినియోగమే కారణమని.. దాంతో ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, స్కూటర్లు, సీఎన్‌జీ వాహనాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కొత్త రోడ్ నెట్‌వర్క్‌తో వాహనాల రద్దీ తగ్గుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ చుట్టూ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఇప్పటికే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించిందని.. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాజెక్ట్ కింద.. ఢిల్లీ-కత్రా ఎక్స్‌ప్రెస్ వేతో కుండ్లి మనేసర్ పాల్వాల్ ఎక్స్‌ప్రెస్ వే.. లేదంటే వెస్టన్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా కనెక్టివిటీని అందించే ఫేజ్-2ని మంత్రిత్వ శాఖ ఖరారు చేస్తోంది. ఆయా రోడ్‌నెట్ వర్క్‌ల ద్వారా జమ్మూ కశ్మీర్, పంజాబ్ నుంచి వచ్చే వాహనాలు నేరుగా విమానాశ్రయం, ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేకు చేరుకునేలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కొత్త రోడ్ నెట్‌వర్క్ ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేకి నేరుగా కనెక్టివిటీని అందిస్తుందని.. దాంతో రాజధానిలో రద్దీని తగ్గించడంలో సహాపడుతుంది. మహిపాల్‌పూర్, రంగ్‌పురి ప్రాంతాల్లో రోజువారీ ట్రాఫిక్ జామ్‌ను నివారించేందుకు ఐదు కిలోమీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించే యోచనలో ఉన్నట్లు గడ్కరీ వివరించారు. రూ.3,500 కోట్లతో ఈ సొరంగాన్ని నిర్మించనున్నారు. ఈ సొరంగం వసంత్ కుంజ్‌లోని శివమూర్తి, నెల్సన్ మండేలా మార్గ్‌లను కలుపుతుంది.

## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ-లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

## రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

### కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

### జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత

హైదరాబాద్ : కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేందని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" కవిత మండిపడ్డారు.




Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

[redacted]

## పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజానాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.




తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందు పరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

### పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి




న్యూఢిల్లీ,జనవరి3 : 2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025–26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్–ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025–26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025–26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ÷ూ–÷ఇఅఊ, చిఎఔఆ÷ూ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ–÷ఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.



# ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు


### ఓపిటిపై అప్పడే మొదలైన ఆందోళనలు

వాషింగ్టన్,జనవరి3 : ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్–1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు

తిరుమల,జనవరి3 : తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.



# త్వరలోనే వందేభారత్ స్పీపర్ రైళ్లు

### 180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

### అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు

### కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్



న్యూఢిల్లీ,జనవరి3 : త్వరలోనే వందేభారత్ స్పీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ–ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

## సంపాదకీయం

# పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి




## పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి

న్యూఢిల్లీ : 2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ÷ూ-÷ఇఅఊ, చిఏఔఆ÷ూ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ-÷ఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

# ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు



## ఓపిటిపై అప్పడే మొదలైన ఆందోళనలు

వాషింగ్టన్ : ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

# హాస్టల్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

**వేలిముద్రలు సేకరించిన పోలీసులు**


**ఆందోళనలతో విద్యార్థినుల తల్లిదండ్రులు**

మేడ్చల్ : మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాలలో వసతిగృహ స్నానాల గదిలో వీడియోలు చిత్రీకరించారంటూ విద్యార్థినులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా హాస్టల్ బాత్‌రూమ్‌లో సీసీ కెమెరాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యార్తినుల తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకోవడంతో ఆందోళన తీవ్రం అయ్యింది. తమ పిల్లల భవిష్యత్ ఏం కానుందో అన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హాస్టల్ వార్డెన్ సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వేలిముద్రలను దర్యాప్తు బృందం సేకరించింది. మరోవైపు కళాశాలకు యాజమాన్యం మూడు రోజులపాటు సెలవులు ప్రకటించింది. వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు బుధవారం ఆందోళనకు దిగగా ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు, బీజేవైఎం నేతలు మద్దతు పలకడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ వసతిగృహానికి వచ్చి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. గర్ల్స్ హాస్టల్‌లో అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఆగంతకులు తీశారని ఫిర్యాదు వచ్చాయి. ఇప్పటికే హాస్టల్ వార్డెన్‌తో సహా ఏడుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలు ఫింగర్ ప్రింట్‌లను కూడా పోలీసులు సేకరించారు. ఫింగర్ ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆడపిల్లల వీడియోలు బయటకి పోతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నుంచి వచ్చే రిపోర్ట్‌పైనే ఈ కేసు ఆధారపడి ఉంది.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి


## వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు

తిరుమల : తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.



ఆధ్యాత్మికం

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..



## రోజూ వీటిని తప్పనిసరిగా తీసుకోవాల్సిందే..!

మన శరీరంలో ఒక్కో అవయవం ఒక్కో ముఖ్యమైన పనిని చేస్తాయి. అలాగే కిడ్నీలు కూడా తమ విధులను నిర్వహిస్తాయి. శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు వడబోస్తాయి. మూత్రం ద్వారా వాటిని బయటకు పంపుతాయి. దీంతో మన శరీరంలో టాక్సిన్లు పేరుకుపోకుండా చూస్తాయి. దీని వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల కిడ్నీలు అనారోగ్యాల బారిన పడుతుంటాయి. దీంతో కిడ్నీ స్టోన్స్ లేదా కిడ్నీ వ్యాధులు వస్తుంటాయి. అయితే పలు రకాల ఆహారాలను తరచూ తింటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని పోషకాలు కలిగిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు, సోడియం, పొటాషియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. దీంతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**క్రాన్ బెర్రీలు..:** క్రాన్ బెర్రీలను తినడం వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. క్రాన్ బెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల క్రాన్ బెర్రీలను తింటే సుమారుగా 14 మిల్లీగ్రాముల విటమిన్ సి లభిస్తుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మూత్రాశయ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. కిడ్నీలపై పడే భారాన్ని తగ్గిస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అలాగే ఆలివ్ ఆయిల్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. 100 గ్రాముల ఆలివ్ నూనెను తీసుకుంటే సుమారుగా 884 క్యాలరీల శక్తి లభిస్తుంది.

అలాగే 14 మిల్లీగ్రాముల విటమిన్ ఇ లభిస్తుంది. ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల కిడ్నీల ఆరోగ్యానికి దోహదపడతాయి. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి. **సముద్రపు చేపలు..:** సముద్రపు చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. 100 గ్రాముల చేపలను తింటే సుమారుగా 2.3 గ్రాముల మేర ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, 526ఐయూ విటమిన్ డి, 3.2 మైక్రోగ్రాముల విటమిన్ బి12 లభిస్తాయి. దీంతో శరీరంలోని వాపులు తగ్గుతాయి. బీపీ నియంత్రణలోకి వస్తుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా యాపిల్స్‌ను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. 100 గ్రాముల యాపిల్స్‌ను తింటే సుమారుగా 2.4 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. 4.6 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. **వెల్లుల్లి..:** వెల్లుల్లిలో సోడియం చాలా తక్కువగా ఉంటుంది. కనుక కిడ్నీలను ఇది ఆరోగ్యంగా ఉంచుతుంది. 100 గ్రాముల వెల్లుల్లిలో 31.2 మిల్లీగ్రాముల విటమిన్ సి, 1.7 మిల్లీగ్రాముల మాంగనీస్ ఉంటాయి. వెల్లుల్లిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. బ్లూబెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అలాగే 100 గ్రాముల బ్లూబెర్రీల్లో 9.7 మిల్లీగ్రాముల విటమిన్ సి, 2.4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని వాపులు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతాయి. దీని వల్ల కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి.

# మౌలిక వసతుల కోసం మెడికల్ విద్యార్థుల ధర్నా

కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి 3 : కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమ వుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.


# వరాహ అవతారంలో రామయ్య

భద్రాచలం, జనవరి 3 : దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.

# మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్

తిరుపతి, జనవరి 02: చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారు.ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు.ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు.గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ.ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పుటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్లల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్ట్స్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

# మిర్చి ధర పతనం



### కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నా పెరగని రేటు
### కొత్త సరుకు వచ్చినా కదలని పాత నిల్వలు
### దిక్కుతోచని స్థితిలో రైతులు

గుంటూరు : గుంటూరు మార్కెట్ యార్డులో మిర్చి ధరలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభమైనా పాత నిల్వలు కదలడం లేదు. కొత్త సరుకుకు ధర పలకడం లేదు. మరోవైపు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు పేరుకుపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని, ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు దిగ్గొస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు మరింత తగ్గాయి. 20 రోజుల నుంచి కొత్త సరుకు గుంటూరు యార్డుకు వస్తోంది. ప్రధానంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని ప్రాంతాలతోపాటు రాయలసీమ నుంచి బుధవారం 40 వేల టిక్కిలు యార్డుకు వచ్చాయి. అన్ని రకాల మిర్చి సగటు కనిష్ట ధర రూ.7,500 మాత్రమే ఉంది. గరిష్ట ధర మేలు రకాలకు రూ.16,500, సాధారణ రకాలకు రూ.14,500కు మించలేదు. గతేడాది ఇదే రోజుల్లో క్వింటాలుకు సగటు కనిష్ట ధర రూ.12 వేలు, గరిష్ట ధర రూ.20 వేల వరకు పలికింది. ప్రస్తుతం క్వింటాలుకు అన్ని రకాల ధర రూ.4 వేల నుంచి ఐదు వేల వరకు తగ్గింది. పేరెన్నికైన స్పెషల్ వెరయిటీలు తేజ, బాడిగ ధరలు కూడా భారీగా తగ్గాయి. తేజ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.16,500 ఉంది. బాడిగ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.13,500 లభించింది. దేవనారు డీలక్స్ కనిష్ట ధర రూ.8,500, గరిష్టం ధర రూ.15 వేలు వచ్చింది. కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేసుకున్న ఎసి కామన్ వెరైటీలకు క్వింటాలుకు సగటు కనిష్ట ధర రూ.7,500 వేలు, గరిష్ట ధర రూ.13,500 మాత్రమే లభించింది. స్పెషల్ వెరైటీలు తేజకు కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.16,500 వచ్చింది. గతేడాది సీజన్ ముమ్మరంగా సాగుతున్న తరుణంలో మార్చి తర్వాత ధరలు బాగా తగ్గడంతో భవిష్యత్తులో మంచి ధరలు వస్తాయని ఆశించి రైతులు కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేసుకున్నారు. ఇప్పటికీ కోల్ట్ స్టోరేజీల్లో దాదాపు 18 లక్షల వరకు నిల్వలు ఉన్నట్టు అధికారులు తెలిపారు. కొత్త సరుకుకు ధర రావడం లేదని, పాత నిల్వలను అయినకాడికి అమ్ముకోక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

# ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం




నెల్లూరు, జనవరి 03 దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు..ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు.ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 – 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే అక్కడి ఓఆర్ 95 శాతానికి చేరింది. మొత్తం 5 రకాల సర్వీసులు కలిపి అదనంగా 2 వేల బస్సులు కావాలని అధికారులు లెక్కలు తేల్చారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకం అమలు కావాలంటే 5 వేల మంది డ్రైవర్లు, మరో 5 వేల మంది కండక్టర్లు, 1,500 మంది మెకానిక్‌లు ఇతర సిబ్బంది కలిపి మొత్తం 11,500 మంది ఉద్యోగులు అవసరమని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ఆర్టీసీకి టికెట్ల ద్వారా రోజు వారీ రాబడి రూ.16 – 17 కోట్లు ఉంటోంది. ఇందులో మహిళా ప్రయాణికుల ద్వారా రూ.6 – 7 కోట్లు వస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే నెలకు సగటున రూ.200 కోట్ల రాబడిని సంస్థ కోల్పోతుంది. కాగా, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు రూ.300 కోట్ల వరకూ జీతాలు చెల్లిస్తోంది.

# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

సూర్యాపేట, జనవరి 3 : పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హెూంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలేక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.



# వర్చువల్ భ్రాంతి.. వాస్తవానికి అశాంతి



లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురువుతున్నారట!!

శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!!విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు.వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రొజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

**పరిధి దాటొద్దు:** వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్‌లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి.ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకరాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలెబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట.. పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు. **ఎడిటింగ్ మాయ కొంత:** సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుం టారు. అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!

# డిప్రెషన్‌లో యువకుడి చేతివాటం

## చెంపదెబ్బలు కొట్టి జైలు పాలు




లక్నో: తండ్రి మరణం, తల్లి ద్వితీయ వివాహంతో నైరాశ్యంలోకి జారుకున్న 23 ఏండ్ల యువకుడు అందులోనుంచి బయటపడేందుకు ఎంచుకున్న మార్గం అతడిని కటకటాలపాలు చేసింది. ఉత్తరప్ర దేశ్‌లోని మీరట్‌లో నివసించే కపిల్ కుమార్ డిప్రెషన్ నుంచి బయట పడేందుకు అపరిచితులను చెంపదెబ్బ కొట్టి సంతృప్తి పడేవాడు. ఓ మహిళను, ఓ రిటైర్డ్ ఐపీఎస్ అధికారితోసహా పలువురిని చెంపదెబ్బ కొట్టినందుకు అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఐదారు నెలలుగా ఓ వ్యక్తి అపరిచితులను చెంపదెబ్బ కొడుతున్నట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనల నుంచి బయటపడేందుకే తాను స్కూటర్‌పై వెళుతూ అపరిచిత వ్యక్తులను చెంపదెబ్బ కొడుతున్నట్టు కపిల్ కుమార్ చెప్పినట్టు మీరట్(సిటీ) ఎస్పీ ఆయుష్ విక్రమ్ సింగ్ తెలిపారు. కపిల్ చేష్టలకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం, ఫిర్యాదులు రావడంతో పోలీసులు రంగంలోకి దిగినట్టు ఆయన చెప్పారు. కపిల్ చేతిలో చెంపదెబ్బ తిన్న ఓ మహిళ స్థానిక రాజకీయ నాయకుడి బంధువు కావడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. కపిల్ తండ్రి ఐదేళ్ల క్రితం మరణించాడు. తల్లి మరో వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం కపిల్ సూరజ్‌కుండ్‌లో తన తల్లి, మారు తండ్రి వద్ద ఉంటున్నట్టు పోలీసులు చెప్పారు. తనకు ఉద్యోగం లేదని, తాను చిన్నప్పటి నుంచి ఎన్ని మంచి పనులు చేసినా తనకు మంచి జరగడం లేదని అతను పోలీసులకు చెప్పాడు. చెడ్డ పనులు చేస్తే తనకు మంచి జరుగుతుందన్న ఉద్దేశంతోనే అపరిచిత వ్యక్తులను చెంపదెబ్బలు కొడుతున్నట్టు కపిల్ చెప్పాడని ఎస్పీ తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాలో మరో మూడు మండలాలు..?

కమాన్ పూర్ జనవరి 3 పెద్దపల్లి జిల్లాలో మరో మూడు మండలాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

పెద్దపల్లి జిల్లా అధికారులు కసరత్తులు ప్రారంభించి వాటిని ప్రభుత్వానికి ఆమోదముద్ర వేయడానికి పంపించినట్లు సమాచారం. ఇందులో గర్రెపల్లి , గుంజపడుగు (కాశీపట్నం) అలాగే మరొక మండలంగా రాఘవపూర్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం అందింది. గుంజపడుగు తోపాటుసిరిపురం, ఉప్పట్ల, నాగారం, కన్నాల, పందుల పల్లె, విలోచవరం ,అక్కేపల్లి, జల్లారం ,సుందిళ్ల, ముస్త్యాల, ఉప్పట్ల కేసారం, గ్రామాలను మంథని రామగిరి మండలాల నుండి తీసుకోనున్నట్లు సమాచారం. గర్రెపల్లి మండలానికి ఐత రాజ్ పల్లి, భూపతిపూర్, దుబ్బ పల్లి గొల్లపల్లి గ్రామాలు సుల్తానాబాద్ మండలం నుండి విడిపోనున్నాయి. అలాగే రాఘవపూర్ మండలం గా అవతరించనుంది. ఇందులో పాలితం, అప్పన్నపేట, కనగర్తి, రాగనేడు, బ్రాహ్మణపల్లి రాఘవపూర్ రంగాపూర్ సబితం గట్టుసింగారం గౌ రెడ్డి పేట తదితర గ్రామాలు రాఘవపూర్ నూతన మండలంలో చేర్చనున్నారు. వారం రోజుల లోపు ప్రభుత్వం ఆమోద ముద్ర వేనున్నట్లు సమాచారం. ఇప్పటికే 14 మండలాలు పెద్దపల్లి జిల్లాలో ఉండగా మరో మూడు మండలాలతో 17 మండలాలు కానున్నాయి. ప్రజల సౌకర్యార్థమే ఈ మండలాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.



# వారసుడి కోసం బొత్స ప్రయత్నాలు...

విజయనగరం, : బొత్స సత్యనారాయణ .. ప్రస్తుత రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు. 1999 నుండి 2024.. అంటే రెండున్నర దశాబ్దాల నుండి ఉమ్మడి విజయనగరం జిల్లా రాజకీయాలను ప్రభావితం చేస్తున్న నేత . రాజకీయంగా కాంగ్రెస్‌లో పుట్టి ప్రస్తుతం వైసీపీలో కూడా చక్రం తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో జగన్‌కు దక్కని హోదాను దక్కించుకున్నారంటే బొత్స రాజకీయ చాతుర్యం అర్థం అవుతుంది. 1999లో బొబ్బిలి ఎంపీగా కాంగ్రెస్‌లో తన ప్రస్థానం మొదలుపట్టిన బొత్స విజయనగరం జిల్లాలో కాంగ్రెస్ పెద్ద దిక్కుగా మారడమే కాదు.. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయికి ఎదిగారు.అంతే కాదు భార్య బొత్స ఝాన్సీ నుండి తమ్ముళ్ళు , మేనల్లుడు అందరినీ రాజకీయాల్లోకి తీసుకువచ్చి నచ్చిన పదవులను కట్టబెట్టేలా అటు రాజశేఖర్ రెడ్డి దగ్గర నుంచి జగన్ వరకు తనదైన స్టైల్లో ఒప్పించారు . లిక్కర్ కింగ్ , వోక్స్ వేగన్ , భూ మాఫియా , ఉద్యోగాల అమ్మకం అంటూ ఎన్ని అవినీతి ఆరోపణలొచ్చినా వాటితో తనకేం సంబంధం లేదన్నట్లు తనదైన స్టైల్లో రాజకీయం చేస్తుంటారాయన . ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఒకానొక దశలో టీడీపీ నేత అశోక్ గజపతిరాజును మించి రాజకీయం చేశారనడంలో ఎలాంటి సందేహం లేధు . కాపు నాయకుడిగా కాంగ్రెస్ హయాంలో తనదైన మార్క్ వేసుకున్నారు.వైసీపీలో జాయిన్ అయిన తరువాత మాత్రం సత్తిబాబు ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వచ్చింది . వైఎస్ దగ్గర ఉన్న పవర్ జగన్ వద్ద సంపాదించలేక పోయారంటారు రాజకీయ విశ్లేషకులు . సత్తిబాబు లాంటి సీనియర్‌ను పక్కనబెట్టి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి లాంటి వాళ్ళకి ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలను అప్పజెప్పడం 2024 లో వైసీపీకి పెద్ద మైనస్‌గా మారిందంటారు . ఆఖరికి సత్తిబాబు సతీమణి ఝాన్సీని విశాఖ ఎంపీ స్థానంలో బలవంతంగా బరిలోకి దింపిన వైసీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.ఆ తరువాత విశాఖ నుండి బొత్సను ఎమ్మెల్సీ చేయడం, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవడం లాంటివి చకచకా జరిగిపోయాయి. అయితే ఇపుడు ఇదే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నారట సత్తిబాబు . అసలే రాజకీయాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకోవడంలో ఘనపాటిగా పేరున్న సత్తిబాబు ఫుల్ ఫ్యామిలీ ప్యాక్ తో రెండు జిల్లాలో బరిలోకి దిగాలని చూస్తున్నారట . దానికి తగ్గ గ్రౌండ్ వర్క్ అపుడే స్టార్ట్ చేశారనే వార్తలు కూడా గుప్పుమంటున్నాయి.నిజానికి గత ఎన్నికల్లో ఆయన పక్కకి తప్పుకొని తనయుడు సందీప్‌ని చీపురుపల్లి నుండి బరిలోకి దించాలని యత్నించారు . వాని జగన్ ససేమిరా అనడంతో మరోసారి బొత్స బరిలో దిగారు . విశాఖ ఎంపీగా ఆయన భార్య ఝాన్సీ , విజయనగరం జిల్లాలో సోదరులు బద్దుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్యలతో పాటు తాను కూడా ఘోర పరాజయం చవిచూశారు . అయితే ఈసారి ఎలా అయినా కొడుకు సందీప్‌తో రంగ ప్రవేశం చేయించి తాను విశాఖ నుండి రాజకీయాలు చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారట. ఆ రెండు జిల్లాలు తన కనుసన్నల్లో ఉండేట్లుగా ప్లాన్ చేస్తున్నారట . అందుకే సొంత జిల్లా విజయనగరానికి చుట్టం చూపుకి వచ్చిపోతూ ఫోకస్ అంతా వైజాగ్‌పై పెడుతున్నారంట.కిమిడి ఫ్యామిలీకి పోటీగా ఇప్పటినుండే చీపురుపల్లి నియోజకవర్గ బాధ్యతలు పూర్తిగా కొడుకు సందీప్‌కి అప్పగించే యోచనలో ఉన్నారట . గతంలో మేనల్లుడు చిన్న శ్రీను ఈ నియోజకవర్గానికి బొత్సకి బదులుగా గార్డియన్‌గా ఉండేవారు . విజయనగరం జడ్పీ చైర్మన్ అయిన చిన్నశ్రీను ఇప్పుడు సొంత లెక్కలతో బొత్సకు దూరం జరిగారు. ఆ క్రమంలో చీపురుపల్లి బాధ్యతలు సందీప్ కి అప్పగించేసి ఇప్పటి నుండే 2029 ఎన్నికలకు సిద్ధమయ్యేలా ప్రిపేర్ చేస్తున్నారట . సందీప్‌కి చెందిన ధీరా ఫౌండేషన్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమలు చేస్తున్నప్పటికీ , ఆయన మాత్రం ప్రస్తుతానికి సమయం కేటాయించడం లేదు.ఇక నుండి అలా కాకుండా నియోజకవర్గంపై ఫోకస్ చేయాలని తనయుడుకి సూచిస్తున్నారట బొత్స. ముఖ్యంగా విశాఖ ఆర్థిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందడం, తన వ్యాపారాలన్నీ ఎక్కువగా ఇక్కడే ఉండడం , అక్కడ వైసీపీకి సరైన నాయకుడు కూడా లేకపోవడాన్ని అదనుగా చేసుకుంటున్న బొత్స విశాఖలో జెండా పాతడానికి గ్రౌండ్‌వర్క్ చేసుకుంటున్నారంట . గత ఎన్నికల్లో వైవీ సుబ్బారెడ్డి , విజయసాయిరెడ్డిల పెత్తనంతో ఉత్తరాంధ్రలో వైసీపీ చతికిల పడింది. అది కూడా బొత్సకి కలిసివచ్చే మరో అంశంగా కనిపిస్తుంది . ఇదే అదనుగా విశాఖలో పాతుకుపోవడానికి బొత్సకి సరైన అవకాశం దొరికిందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి . చూడాలి మరి బొత్స ప్లాన్ ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందో?

# మంత్రులపై అసహనం

విజయవాడ, జనవరి 03 ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు డౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది.ఈ మధ్య మంత్రి పార్థసారధి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది. ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారధిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగిరమేష్‌ను అధిష్టానంఅడిగినట్లు తెలు స్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి–పార్థసారధి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారధి క్లారిటీ ఇచ్చారు. మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాద పూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను. కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు.తాజాగా విజయనగ రం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభి వందనంచేశారన్నది ఇప్పుడు తెలుగుదేశంపార్టీకితలనొప్పిగా మారిం ది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారధి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు. ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

# గోగునారతో మహిళలకు తీరిన కష్టాలు



శ్రీకాకుళం, జనవరి,03: గోగునార వారి జీవితాల్లో కొత్త మార్పు తీసుకొచ్చింది. అప్పటి వరకు సాదాసీదాగా సాగిపోతున్న బతుకులకు భరోసా ఇచ్చింది. రోజు రోజుకు చిక్కిపోతున్న కుటుంబాలకు ఆర్థికంగా చేదోడుగా నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలోని లావేరు మండలం బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గోగునారతో తయారు చేసే ఉత్పత్తుల కేంద్రం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. అంతేకాకుండా మరెన్నో అద్భుతాలు సృష్టిస్తోందీ సంస్థ. ఏడాదికి రూ.80 లక్షల వ్యాపారం చేస్తున్నారు. వందలమంది మహిళలకు శిక్షణ ఇచ్చిన ఈ సంస్థ ఎందరినో వ్యాపారవేత్తలుగా మలుస్తున్నారు. బెజ్జిపురం యూత్‌క్లబ్‌లోని మహిళలకు ఒకప్పుడు వంటిల్లే ప్రపంచం. కానీ ఇప్పుడు గోగునారతో అద్భుతాలు చేస్తున్నారు. జాతీయస్థాయిలో మేముసైతం అంటూ నిలబడుతున్నారు. వలసలకు కేరాఫ్ ఆడ్రస్ అయిన సిక్కోలు జిల్లాలో అతివృష్టి, అనావృష్టి వెంటాడుతుంది. వ్యవసాయ చేస్తే పంట చేతికి వస్తుందో, రాదో తెలియని పరిస్థితి. భవిష్యత్ తరాలకూ ఇలాంటి జీవితాలనే ఇవ్వాలా? అని మదనపడ్డారు అక్కడి మహిళలు. అలాంటి వాళ్లకు గోగునార ఓ వరంలా కనిపించింది. వాటితో రకరకాల ఉత్పత్తులు చేసి విక్రయించాలని భావించారు. ఆలోచన వచ్చి వారికి యూత్ క్లబ్ అండా నిలిచింది.15 మంది మహిళలతో ఏర్పడ్డ ఈ బృందం ముందుగా గోగునార ఉత్పత్తులు తయారు చేయడం నేర్చుకున్నారు. వాళ్లు నేర్చుకున్న తర్వాతత మరో వందమందికి ట్రైనింగ్ ఇచ్చారు. ఇలా అందరూ నైపుణ్యత సాధించిన తర్వాత 'గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్' పేరుతో సంఘంగా ఏర్పడ్డారు. అలా 1993లో మొదలైన వీరి ప్రయాణం ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటూ సాగుతోంది. ఉపాధి రంగంలోనే అవార్డులు రివార్డులు సాధిస్తున్నారు. గోగునార ఉత్పత్తుల తయారీలో మాస్టర్ ట్రైనీలుగా మారి ఉపాధి పొందడమే కాకుండా ఆసక్తి ఉన్నవారికీ నేర్పించి ఉపాధి బాటపట్టిస్తున్నారు. మొదట్లో సంప్రదాయ శైలి ఊయలలు, చేతిసంచులే చేసిన వీళ్లు ప్రస్తుతం ఆధునిక అవసరాలకు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్ వంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులు రూపొందిస్తున్నారు. కేవలం బెజ్జిపురం మహిళలే కాదు ఎవరైనా ఇక్కడ శిక్షణ తీసుకునేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చినట్టు సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.. వారిలో 150 మంది వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారంటున్నారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. 2 వేల మందికి గోగునార ఉత్పత్తుల్లో మాస్టర్ ట్రైనింగ్ అందించారు. బెజ్జిపురం యూత్ క్లబ్ మహిళలంతా జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో కూడా పాల్గొంటున్నారు. ప్రముఖుల మన్ననలు పొందుతున్నారు. విజయవాడ, విశాఖపట్నంలోనే కాకుండా దిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడులో కూడా గోగునార ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వీళ్లలో చాలామంది సొంతంగా దుకాణాలు కూడా పెట్టుకున్నారు. ఊరిలో ఎవరికైనా కాస్త తీరిక దొరికితే యూత్‌క్లబ్‌కు వెళ్లి జ్యూట్‌బ్యాగుల తయారీ నేర్చుకుంటున్నారు. దీని ద్వారా నెలకు రూ.8 నుంచి 10 వేల వరకు సంపాదిస్తున్నారు. ఇక్కడ మహిళలు నాబార్డు, డీఆర్‌డీఏ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆర్థిక సాయంతో ఏడాదికి రూ.80లక్షల టర్నోవర్‌ని సాధిస్తున్నారు. వీరు పొందే లాభాల్లో కొంత క్లబ్ వసతులు మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నారు. ఇక్కడే పని నేర్చుకున్న ఆర్.శర్వాణి ప్రస్తుత ఛైర్‌పర్సన్. గోగునారతో ఆర్థిక కష్టాలను ఊడ్చేసిన శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం మహిళలు- ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులతో జాతీయ స్థాయి గుర్తింపుపిన్నింటి లక్ష్మి భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఇద్దరు ఆడపిల్లలని ఈ నార పని చేసే పోషించింది. అందులో ఒక అమ్మాయి సచివాలయ ఉద్యోగి. అప్పల నరసమ్మకి ఇద్దరబ్బాయిలు. ఇద్దరూ ఇంజినీరింగ్ చదివారు. ఒకబ్బాయి స్టీల్ ప్లాంట్ ఉద్యోగి. పార్వతి భర్త చనిపోయాక ఈ వృత్తినే నమ్ముకుని ముగ్గురు పిల్లల్ని పోషించిందంటే వారికి ఈ వృత్తిపై ఉండే నమ్మకం నిదర్శనం. ఇలా ఎంతో మంది తమ జీవితాలు మార్చుకున్నారు. ప్లాస్టిక్‌పై నిషేధం అమలవుతున్నప్పట్నుంచీ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోందని జనపనార సంచులతో పర్యావరణానికి మేలంటున్నారు.ప్లాస్టిక్‌తో కాలుష్యం పెరిగిపోతున్న వేళ ఈ గోగునార ఉత్పత్తులు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి. పెళ్లిళ్లకు గృహప్రవేశాలకు ఇతర ఫంక్షన్లకు బ్యాగులు, ఇతర వస్తువులు తయారు చేస్తున్నారు. 24 గంటలు ఇక్కడే పని చేయకుండా ఇంట్లో పనులు చేసుకుంటూ ఖాళీ సమయంలో ఇక్కడ పని చేస్తూ ఉపాధి, డబ్బులు పొందుతున్నారు. దీంతో కష్టాల్లో కొంతవరకు గట్టు ఎక్కుతున్నాయి

## యాబై లక్షల నిధులతో వైకుంఠధామం అభివృద్ధి పనులు..

### మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు..



జమ్మికుంట డిసెంబర్ 3 : జమ్మికుంట పట్టణంలో గల వైకుంఠధామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువలు ,శ్మశానవాటికలు గాని, అన్ని రకాలుగ అభివృద్ధి చేశామని వారు తెలిపారు.. అంతేకాకుండా ప్రతి వార్డులో తమ కౌన్సిలర్లు అందరూ నాడు- నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషీ చేశారని వారు తెలిపారు..అనాథ శవాలు గాని,సొంత ఇల్లు లేని వారు గాని, వారి కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటుపరమైన ఈ యొక్క స్మశాన వాటికను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య ను , చందా విశ్వనాథంను ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని వారు అభినందించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ ,స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ , కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్ , గాజుల భాస్కర్ ,బచ్చు శివశంకర్,దిడ్డి రాము, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు



న్యూఢిల్లీ, జనవరి 3 : జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటూరా...

శ్రీకాకుళం, జనవరి 3: సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుం డటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు.ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం.బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్ర దేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్స్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే.ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పాలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన.ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్- బొత్స పలకరింపులపైనా ఇలాంటి వ్యవహారమే



నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెళ్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది.తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

## 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు



న్యూఢిల్లీ, జనవరి 3: మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

## నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలి



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

ఖమ్మం: జనవరి 3:నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి కేకును కట్ చేసారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ప్రజలకు అందించుటకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు గ్యారెంటీ పథకాల అమలు, అభివృద్ధి చర్యలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు కొంత సమయం నడవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత జీవితాల్లో కూడా ఉద్యోగులు సఫలీకృతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను పక్కాగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధులు విజయవంతంగా చేస్తూనే మన వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కగా నిర్వహించుకోవాలని ప్రణాళికా బద్ధంగా ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# మారిపోతున్న రహదారులు

విజయవాడ, జనవరి 03,: ఆంధ్రప్రదేశ్ లో రహదారులు అన్నీ అద్వాన్నంగా ఉన్నాయి. గత ప్రభుత్వం రహదారులను పట్టించుకోలేదు. దీంతో రహదారులన్నీ గుంతలమయంగా మారాయి. ఎక్కడ చూసినా గుంతలే. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక సంక్రాంతి పండగ నాడు అక్కడకు వెళ్లిన వారంతా ముక్కున వేలేసుకున్నారు. ఏపీ రహదారులపై ప్రయాణించడం కష్టమేనని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ నుంచి అనేక మంది ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అప్పటి మంత్రి కేటీఆర్ కూడా ఏపీ రహదారులపై సెటైర్లు వేశారు. తనకు ఆంధ్రకు వెళ్లివచ్చిన మిత్రుడొకరు చెప్పారని, ఏపీ రహదారులపై ప్రయాణించడం నరకమేనని అన్నారన్నారు. తెలంగాణలో రహదారులను చూసి గర్వంగా ఉందని కూడా కేటీఆర్ అన్నారు.. అప్పట్లో ఏపీలో రహదారుల పరిస్థితిపై సోషల్ మీడియాలో పెద్దయెత్తున చర్చ జరిగింది. జనసేన అయితే ఏకంగా రహదారులపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అయినా అప్పటి వైసీపీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. ఎవరేమనుకున్నా, రహదారులు బాగాలేకపోయినా సరే వాటికి నిధులు కేటాయించలేదు. అయితే గత ప్రభుత్వం అంటే 2014 లో ఏర్పాటయిన నాటి చంద్రబాబు సర్కార్ రహదారులను నిర్మించినా, అవి మూణ్ణాళ్లకే మరమ్మతులకు గురయ్యాయని కూడా వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలు కావడానికి అద్వాన్నమైన రహదారులు కూడా ఒక కారణంగా చెప్పాల్సి ఉంటుంది. గుంతలతో కూడిన రహదారులపై ప్రయాణం భయానకంగా మారడంతో వాహనాలు కూడా మరమ్మతులకు తరచూ గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో రహదారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇందుకోసం మరమ్మతులకు దాదాపు 850 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదలచేసింది. ప్రాధాన్యతా క్రమంలో రహదారుల మరమ్మతులను చేయాలని నిర్ణయించింది. దీంతో పాటు సంక్రాంతి నాటికి రోడ్లు అద్దాల్లా మెరవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే ఎమ్మెల్యేలకు కూడా తమ నియోజకవర్గం పరిధిలో అద్వాన్నంగా రహదారులను బాగుచేయించుకునే బాధ్యతలను అప్పగించారు. సంక్రాంతికి ఏపీకి వచ్చేవారు ఎవరూ ఏపీ రహదారుల గురించి విమర్శించ కూడదని చంద్రబాబు ఎమ్మెల్యేలకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి... ఇప్పటికే అనేక రహదారులు మెరుగు పడ్డాయి. ముఖ్యమైన రహదారులు అద్దంలా



మెరుస్తున్నాయి. అదే సమయంలో గిరిజన ప్రాంతాల్లో పల్లె పండగ కార్యక్రమం కింద రహదారుల నిర్మాణం చేపట్టడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించారు. తర్వాత క్రమంగా కొన్ని ముఖ్యమైన రహదారులను పబ్లిక్, ప్రయివేట్, పార్ట్ నర్ షిప్ కింద ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అయితే ఈ రహదారులపై ప్రయాణించే తప్పనిసరిగా టోల్ ఫీజు చెల్లించాల్సి రావడంతో ఇంకా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. అయితే నిధుల లేమి కారణ ంగా ఏపీలో రహదారులను పీపీపీ పద్ధతిలోనే అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో చంద్రబాబు ఉన్నారు. మొత్తం మీద సంక్రాంతికి వెళ్లేవారికి రహదారులు హ్యాపీ వెల్ కమ్ చెప్పడం గ్యారంటీ.అయ్యా, రోడ్లు వేయండి.. గతుకుల రోడ్డుపై 'డ్రోన్' సందేశం: గ్రామాలలో రోడ్లు అధ్వాన్నంగా ఉంటే, నిరసనలు తెలియజేయడం పరిపాటి. సాధారణంగా రహదారిలో నిల్వ నీటిలో నాట్లు నాటడం, నీటిలో నిలబడడం ఒంటి కార్యక్రమాలతో నిరసనలు తెలియజేస్తుంటారు. కానీ ఇక్కడ వినూత్న రీతిలో రహదారి గుంతల మయంగా ఉందంటూ నిరసన తెలిపారు. అది కూడా ఎలాగో కాదు.. ఏకంగా డ్రోన్ కెమెరాతోనే నిరసన తెలిపారు. ఈ ఘటన విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది.విజయనగరం జిల్లా వంగర మండలం కొండవలస గ్రామం నుండి భాగెమ్మపేట వరకు సుమారు 10 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే రహదారి నిరంతరం గుంతలమయం కావడం విశేషం. 2010 నుండి ఇప్పటివరకు కూడా రహదారి గుంతల మాయం కావడంతో వాహనాదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రాత్రివేళ ఈ రహదారిలో ప్రయాణించాలంటే ఎన్నో ఇబ్బందులు తప్పవు.ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు పలుమార్లు ప్రమాదాల బారిన పడిన ఘటనలు కూడా ఉన్నాయట. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధ్వాన్నంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో, తమ గ్రామ రహదారి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అక్కడ యువకులు భావించారు.

అయితే వినూత్నంగా నిరసన తెలిపితే ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరిస్తుందన్న ధోరణితో యువకులు వినూత్నంగా తమ నిరసన తెలిపి, రహదారిని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు.డ్రోన్ కెమెరాను ఉపయోగించి, నూతన రహదారి నిర్మించాలని కోరుతూ ఆ రహదారిలో ప్లకార్డును వారు ప్రదర్శించారు. గుంతల రోడ్డుతో తాము ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమ గ్రామాలకు రహదారి నిర్మించాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం మీద డ్రోన్ కెమెరాతో నిరసన తెలిపిన యువకుల వినూత్న నిరసనకు ప్రభుత్వం నుండి ఏ మేరకు స్పందన వస్తుందో వేచి చూడాలి

## ఓరుగల్లు కమలానికి కష్టాలు...

వరంగల్, జనవరి 02: ఓరుగల్లు జిల్లా నేతల తీరు తలనొప్పిగా మారిందట. అంతర్గత వర్గపోరుతో క్యాడర్‌ను చేజార్చుకుంటున్న నేతలు ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అధిష్టానానికి లేఖలు సంధిస్తున్నారట. దీంతో ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటున్నారట కాషాయ పెద్దలు. దేశవ్యాప్తంగా బలాన్ని పెంచుకునేందుకు బిజెపి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం కోసం పావులు కదుపుతోంది పార్టీ తప్పిదాలు, అంతర్గత కుమ్ములాటల కారణంగా బలహీనపడుతున్నామని తెలుసుకున్న అదిష్టానం.. మొదటగా పార్టీలో నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. బూత్ స్థాయి కమిటీల నిర్మాణం పూర్తికాగా.. మండల, జిల్లా స్థాయి కమిటీలను జనవరి మొదటి వారంలో ప్రకటించనుంది. క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించే కమిటీల ఏర్పాటుకు సంబంధించి వర్గ పోరు తరాస్థాయికి చేరుతోంది. నేతల మధ్య వర్గపోరు కారణంగా తమ తమ అనుచరులకే కమిటీలలో అవకాశం కల్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో పార్టీ కోసం కష్టపడ్డ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.ప్రస్తుత హనుమకొండ జిల్లా అధ్యక్షురాలుగా ఉన్న రావు పద్మకు వ్యతిరేకంగా హనుమకొండ జిల్లా నేతలంతా ఒక్కటయ్యారు. వరుసగా మూడుసార్లు అధ్యక్షురాలుగా పనిచేసిన రావు పద్మపై బిజెపిలోని మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలంతా గుర్రుగా ఉన్నారు. రావు పద్మ సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వట్లేదని ఆరోపణలు ఉన్నాయి. అందుకే రావు పద్మను కాదని మిగతా నేతలంతా ఒక్కటై పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా అధ్యక్షురాలి పదవిలో ఉండి నేతలందరినీ కలుపుకోవాల్సిన ఆమె, వర్గాలను పెంచి పోషించారని బహిరంగంగానే బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. కేంద్రంలో ఉన్న బిజెపి హనుమకొండకు చేసిన అభివృద్ధి పనులను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తీవ్రంగా విఫలమయ్యారని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్మార్ట్ సిటీ నిధులు బిజెపి ప్రకటిస్తే, ఈ విషయాలను కనీసం ప్రజల్లోకి తీసుకెళ్లలేదని మండిపడుతున్నారు.అన్ని జిల్లాలలో బీజేపీ పార్టీ కార్యాలయాలు ఉండగా, హనుమకొండ జిల్లాలో మాత్రం రావు పద్మ సొంత భవనంలో పార్టీ కార్యాలయాన్ని నడుపుతున్నారు. దీంతో రావు పద్మ వ్యతిరేకిస్తున్న కీలక నేతలంతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరికొంతమంది వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో బీజేపీ పార్టీ కార్యాలయాలు నిర్మాణం జరిగింది కానీ.. హనుమకొండ జిల్లాలో మాత్రం ఆ నిధులను జిల్లా అధ్యక్షురాలు వాడుకున్నారని ఆరోపిస్తున్నారు కాషాయ నేతలు. మూడు సార్లు జిల్లా అధ్యక్ష పదవిలో కొనసాగినప్పటికీ, పార్టీ కార్యాలయాన్ని ఎందుకు నిర్మించలేకపోయారని మండిపడుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మరో అభ్యర్థికి టికెట్ ఇచ్చి ఉంటే గెలిచే అవకాశాలు ఉండేవని, రావు పద్మకు టికెట్ కేటాయించడంతో బిజెపి శ్రేణులే వ్యతిరేకించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## తాగడం లో మనోళ్లు తోపులు



హైదరాబాద్: మందు తాగడంలో మనోళ్లే తోపులు డిసెంబర్ 31 జనవరి 1లో రికార్డు సృష్టించారు ఎందుకంటే ఈసారి తెలుగు రాష్ట్రాల్లో మందుబాబులు తాగిన తాగుడుకు ఓ రకంగా చెప్పాలంటే మందు సీసాలతో పాటు మందు గ్లాసులు కూడా డ్యాన్స్ చేశాయి,ఎందుకంటే ఈ సారి తెలుగు రాష్ట్రాల్లో మందు బాబులు తాగిన తాగుడు చూస్తే రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమనక తప్పదు. సిట్టింగ్ వేశారంటే సీసాలకు సీసాలు లేపే య్యాల్సిందే. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీ ఆదాయం చేకూరింది.పండగ ఏదైనా సరే.. తాగడం మాత్రం ఉండాల్సిందే. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లో మందు ఏరులై పారింది. క్రిస్మస్ ముందు రోజు నుంచి సంబురాలు షురూ అయ్యాయి. నేటికి ఆ సంబురాల్లో నుంచి జనాలు ఇంకా తేరుకోలేదు. ఎందు కంటే ఎక్సైజ్ శాఖ చరిత్ర లోనే రికార్డు స్థాయిలో మద్యం విక్రయించినట్లు చెబుతోంది. కేవలం ఒక్క రోజులోనే 400కోట్ల మద్య తాగారంటే అర్థం చేసుకోవచ్చు. ఏరేంజ్ లో తాగారనేది. అయితే ఇతర బ్రాండ్స్ తో పోలిస్తే. ఈసారి బీర్లు పొంగిన తీరు చూసి అంతా షాక్ అవ్వాల్సిందే. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్ ఘనంగా జరుపుకున్నారు.మద్యం, మాంసం విక్ర యాలు జోరుగా సాగాయి. డిసెంబర్ 31వ తేదీ ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం , మాంసం దుకాణాల తోపాటు బేకరీలు, చికెన్, మటన్ షాపులు, హోటళ్లు గ్రామాల్లో బెల్టు షాపులు కూడా కిట కిట లాడాయి. డిసెంబర్ 31న 16.08కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయంటే మామూలు మాట కాదు.సాధారణంగా ఎక్సైజ్ శాఖకు డిసెంబర్ నెల ఆదాయం వచ్చే నెలగా భావిస్తుంటారు. దీనికోసం ప్రభుత్వంతో చర్చించి అన్ని బ్రాండ్ల మందును అందు బాటులోకి తీసుకువస్తుంటారు. వైన్ షాపు యజమానులు కూడా భారీగా మద్యం స్టాక్స్ కు దింపుతుంటారు.ఈ సారి కూడా అది ఎక్కువగానే జరిగిందని చెప్పవచ్చు. డిసెంబర్ 28 నుంచి 5 రోజుల్లో 1800 కోట్లు రాబట్టాలని ఎక్స్ఛైజ్ శాఖ ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 30వ తేదీన ఒక్క రోజులోనే మద్యంపై వచ్చిన ఆదాయం అక్షరాలా 402.62 కోట్లు అని తెలుస్తోంది.అయితే ఇందులో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 3,82,265 లిక్కర్ కేసులు 3,96, 114 బీర్ కేసులు అమ్ముడైనట్టు సమాచారం. ఇందంతా ఒక్క రోజులోనే జరిగింది. అది కూడా డిసెం బర్ 30వ తేదీన. అయితే ఈ లెక్కకు ఎక్కువగా ఉంటుందని అధికారుల నుంచి సమాచారం.ఇక అటు ఏపీలోనూ ఇదే తీరు కనిపిస్తుంది. క్రిస్మస్ నుంచి ప్రధాన జిల్లాల్లో మందు విక్రయాలు జోరుసాగాయి. మరోవైపు ప్రభుత్వం కూడా మందు ధరలు తగ్గించి విక్రయిం చడంతో మందుబాబులకు మరింత కిక్కెక్కింది.

## నిజాయితీ ఏదీ?



మణిపూర్‌లో చోటుచేసుకున్న అమానవీయ హింసాకాండపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీర్జెన్‌సింగ్ చెప్పిన క్షమాపణల్లో నిజాయితీ ప్రశ్నార్థకంగా మారింది. 2024వ సంవత్సరపు చివరి రోజున ఆయన ఈ ప్రకటన చేసిన తరువాత కూడా కాంగ్‌పోక్పి జిల్లాలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ కుకి మహిళలపై విరుచుకుపడ్డారని, ఈ దాడిలో పెద్ద సంఖ్యలో మహిళలు గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఈ సంఘటనపై బీరేన్‌సింగ్ నామమాత్రంగా కూడా స్పందించకపోవడంతో ఆయన చిత్తశుద్ధి ఏపాటిదో తేలిపోయింది. పైగా తన క్షమాపణలపై సందేహాలు వ్యక్తం చేసిన వారిపై ఆయన విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలను ఏకరవు పెట్టారు. అప్పటి పాలకులను ఇప్పటి ఘోరాలకు కారకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ఆయన బరితెగింపునకు నిదర్శనం. గడిచిన ఏడాది కాలమంతా హింసాకాండ చోటుచేసుకుందని ఆయన చెప్పారు. కాని, నిజానికి 2023 మే మూడవ తేదీ నుండి మణిపూర్‌లో హింసాకాండ రగిలింది. అంటే ఒకటిన్నర సంవత్సరంపైగానే! ప్రభుత్వ లెక్కల ప్రకారమే, అప్పటి నుండి 865 కాల్పుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. 250 మందికి పైగా మరణించారు. 5,600 ఆయుధాలను, 35 వేల మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత ఘోరం జరుగుతున్నా ఏమాత్రం పెదవి విప్పని ఆయన, ఇప్పుడు విచారం వ్యక్తంచేశారు! 'గత సంఘటనలు' మరచిపోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తన పాలనలో జరిగిన అత్యంత దారుణమైన జాతి హననాన్ని అదుపు చేయడంలో వైఫల్యానికి క్షమాపణలు చెప్పడానికి, పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒకటిన్నర సంవత్సరాల కంటే ఎక్కువ సమయం ఎందుకు పట్టింది? ఈ ఏడాదిన్నర కాలంలో మన దేశంతో పాటు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో విస్తృతంగా పర్యటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మణిపూర్‌కు మాత్రం ఎందుకు వెళ్లలేదు? అక్కడి బాధితులను ఓదార్చడానికి ఆయన ఎందుకు సిద్ధపడలేదు. ఈ నిష్క్రియత్వంపై దేశమంతా విమర్శలు వెల్లువెత్తినా మోడీ నామమాత్రంగా కూడా ఎందుకు స్పందించలేదు? మణిపూర్ వాసులు ఆయన దృష్టిలో భారతీయులు కాదా? తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి మొక్కుబడిగా స్పందించిన తరువాతైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇంతకాలపు తమ నిర్లక్ష్య వైఖరికి దేశ ప్రజలకు వివరణ ఇస్తారా? పెదవి చివరి నుండైనా క్షమాపణలు కోరుతారా? అత్యున్నత స్థాయి నుండి ఆ మాత్రపు కనీస స్పందన లేకుంటే ఎలా? ప్రజల్లో విశ్వాసం ఎందుకు కలుగుతుంది?

క్షమాపణలు చెప్పిన తరువాత బీరేన్‌సింగ్ ఏం చేయనున్నారు? ప్రజల్లో నమ్మకం కలగాలంటే దారుణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీరిలో అత్యధికులు బిజెపికి చెందినవారేనని అన్ని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి సన్నిహితులమీద కూడా ఆరోపణలు వచ్చాయి. వీరందరిపైనా ఆయన చర్యలు తీసుకోగలరా? హింసాకాండను నివారించాల్సిన అధికార యంత్రాంగం కూడా పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. వాటికి బాధ్యులైన అధికారులను బీరేన్‌సింగ్ ప్రభుత్వం శిక్షించగలదా? ఇంఫాల్ ఆర్చి బిషప్ డొమినిక్ లూమెన్ చెప్పిన సమాచారం ప్రకారం హింసాకాండ మొదలైన మే 3వ తేదీన మొదటి 36 గంటల్లోనే 249 చర్చిలు దగ్ధంచేశారు. ఈ దాడుల వెనుక మతపర మైన లక్ష్యాలు కూడా ఉన్నాయని, అధికార పార్టీ మద్దతుదారులే ఈ దాడులు చేశారని ఆయన ఆరోపించారు. దాడులకు భయపడి వేలాదిమంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివాసగృహాలు వదిలి పారిపోయారని సంఘటనలు జరిగిన తేదీలతో సహా రాయిటర్స్ ఒక నివేదికను వెలువరించింది. ఈ నేపథ్యంలో శాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా కనీసం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించే చొరవనైనా ముఖ్యమంత్రి చూపగలరా? రెండు వైరి శిబిరాలుగా మారిపోయిన మెయితీ-కుకీ తెగలకు చెందిన వారిని కనీసం కలిసి కూర్చోబెట్టి మాట్లాడగలరా? శాంతి కమిటీ వేసి ఆ దిశలో ప్రజలను సమీకరించగలరా? ఈ చర్యలు తీసుకునే సంకల్పం అసలు బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి ఉందా? ఇవేవీ లేకుండా ఊరికే క్షమాపణ చెబితే ఏ ప్రయోజనమూ ఉండదు.

## గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

తిరువనంతపురం, జనవరి 2 : శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహొగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు,

పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది.

# ఒక్కరోజులో 402 కోట్ల మద్యం విక్రయం.




**ఎక్సైజ్ చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అమ్మకం**
**ఐదు రోజుల్లో రూ.1800 కోట్ల ఆర్జన లక్ష్యం..**
**30, 31 తేదీల్లో 1000 కోట్ల సరుకు సరఫరా**
**30వ తేదీ నాటికే రూ. 3,523 కోట్ల ఆదాయం**

హైదరాబాద్, : రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నది. దీంతో రాష్ట్ర ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నది. ఎక్సైజ్‌శాఖ చరిత్రలోనే రికార్డు స్థాయిలో మద్యం విక్రయించినట్టు తెలుస్తున్నది. ఒక్కరోజులో సుమారు రూ.403 కోట్ల మద్యం విక్రయించి.. ఎక్సైజ్‌శాఖ రికార్డు నెలకొల్పింది. గడిచిన ఐదు రోజుల్లో మద్యం షాపుల నుంచి బెల్ట్‌షాపుల వరకూ కోట్ల విలువైన మద్యాన్ని చేరవేశారు. డిసెంబర్ 28 నుంచి జనవరి ఒకటి వరకు కేవలం 5 రోజుల్లోనే రూ.1,800 కోట్ల వరకు ఆర్జించాలన్న లక్ష్యానికి చేరువలో ఎక్సైజ్‌శాఖ ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. గతంతో పోల్చితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతున్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భాన్ని ఉపయోగించుకొని భారీగా మద్యం విక్రయాలు జరుపాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆబ్కారీ అధికారులు వ్యూహాన్ని రూపొందించారు. అందులో భాగంగా ఆయా మద్యంషాపులకు ఇప్పటికే భారీగా మద్యం చేరగా, అక్కడి నుంచి బెల్ట్‌షాపులకు తరలిస్తున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్‌శాఖ నుంచి బెల్ట్‌షాపులకు ఎలాంటి షరతులు విధించకపోవడంతో.. 31, జనవరి 1వ తేదీల్లో వాటి నిర్వాహకులు లక్షల రూపాయలు అమ్మకాలు జరిపారు. సంవత్సరం చివరి రెండు రోజుల్లో తెలంగాణ గ్రామాలు, పట్టణాల్లోని దాదాపు ప్రతి గల్లీలో మద్యాన్ని సమృద్ధిగా అందుబాటులో ఉంచారు. ఇక మిగిలిన జనవరి 1వ తేదీన కూడా భారీగా మద్యం విక్రయించేందుకు పథకం ప్రకారం ఏర్పాట్లు చేశారు. 30న రూ.402.62 కోట్ల మద్యం విక్రయం: ఏడాదికి 7-8 సార్లు మద్యం డిపోల నుంచి సరుకును లిఫ్ట్ చేసే వెలుసుబాటు కల్పించారు. ఆ పరిమితి దాటిన వారికి ప్రభుత్వం కల్పించిన 'ప్రత్యేక అనుమతి'తో రసీదులు ఇచ్చి మరీ మద్యాన్ని లోడ్ చేసినట్టు తెలిసింది. దీంతో 30వ తేదీన ఒక్కరోజే మద్యంపై వచ్చిన ఆదాయం అక్షరాల రూ.402.62 కోట్లు. ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3,82,265 లికర్ కేసులు, 3,96, 114 బీర్ కేసులు అమ్మడైనట్టు తెలిసింది. చలికాలంలో కూడా లిక్కర్ కంటే బీర్లే అత్యధికంగా అమ్ముడుపోవడటం విశేషం. 31 రాత్రికి మద్యం కొనుగోళ్లు మరింత భారీగా పెరిగినట్టు సమాచారం. తెలంగాణలో మద్యం కొనుగోళు ఊపందుకోగా, వ్యాపారస్తులలో కూడా జోష్ పెరిగింది. 30 నాటికే 3,523.16 కోట్ల ఆదాయం: ఏటా డిసెంబర్ వచ్చిందంటే చాలు.. ఆ జోష్ వేరే కనిపిస్తుంది. డిసెంబర్ 26 నుంచి జనవరి 1 వరకు 'న్యూ ఇయర్ వీక్'లో గ్లాసులు గలగలలాడాల్సిందే. అందుకే ఎక్సైజ్‌శాఖకు డిసెంబర్ ఎంతో కీలకం. అయితే, ఈ డిసెంబర్ 30 నాటికే ఆబ్కారీ శాఖకు రూ.3,523.16 కోట్ల ఆదాయం సమకూరింది. 2023 డిసెంబర్‌లో 31 వరకూ ఎక్సైజ్‌శాఖకు మద్యం అమ్మకాలు, వ్యాట్‌తో కలిపి వచ్చిన ఆదాయం రూ.3,333 కోట్లు కాగా.. ఈ సారి 30వ తేదీ నాటికే రూ.3,523.16 కోట్లు సమకూరాయి. ఇక 31వ తేదీన వచ్చిన లాభాలు అదనం. ముందస్తు ప్రణాళిక ప్రకారం మద్యం షాపులకు, వాటి నుంచి బెల్ట్‌షాపులకు మద్యం చేరవేయడంలో ప్రభుత్వ పెద్దలు, అధికారులు సఫలీకృతయ్యారని అంటున్నారు. నాడు తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని, బెల్ట్‌షాపులు ఎత్తివేయిస్తామ ని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు ఖజానా నింపేందుకు దానిపైనే ఆధారపడటంపై అంతా ముక్కు న వేలేసుకుంటున్నారు.

## రోజులో పదిన్నర గంటలకుపైగా కూర్చొంటే మరణ ముప్పు!

**హృద్రోగాల బారిన పడే అవకాశాలూ అధికమే**
**ఎంఐటీ, హార్వర్డ్ తాజా అధ్యయనంలో వెల్లడి**



వాషింగ్టన్, : రోజులో మరీ ఎక్కువ సమయం కూర్చొనే జీవన శైలి కలిగి ఉండటం ఆరోగ్యానికి హానికరమని ఎంఐటీ, హార్వర్డ్ యూనివర్సిటీలు చేసిన తాజా అధ్యయనం హెచ్చరించింది. ఒక రోజులో పదిన్నర గంటల కంటే ఎక్కువ సేపు కూర్చొంటే మరణానికి దారి తీసే గుండె వైఫల్యం తదితర హృద్రోగాలు పెరిగే ప్రమాద ముందని తెలిపింది. అధ్యయనంలో భాగంగా సగటున 62 ఏండ్ల వయసున్న 89,530 మంది ఆరోగ్యాన్ని ఎనిమిదేండ్ల పాటు పరిశీలించారు. వీరిలో రోజులో 10.6 గంటల కంటే ఎక్కువసేపు కూర్చున్నవారికి మిగతావారితో పోలిస్తే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. ఇలా ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేసినా వాటి ఫలితాలు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచలేకపోయాయని అధ్యయనం తెలిపింది. క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటున్న వారు రోజూ 10.6 గంటలకు పైగా కూర్చొంటే వారికి గుండె వైఫల్యం 15 శాతం, హృద్రోగాలతో మరణించే అవకాశం 33 శాతం ఎక్కువని వెల్లడించింది. వ్యాయామం అలవాటు లేని వారు రోజూ 10.6 గంటలకు పైగా కూర్చొంటే వారిలో హృద్రోగాలు, మరణ ముప్పు ప్రమాదం మరీ ఎక్కువని అధ్యయనం తేల్చింది.

# ఉపాధి పథకంలో తక్కువ వేతనాలు



**పార్లమెంటరీ కమిటీ పెదవి విరుపు**
**పనిదినాలు పెంచాలని సూచన**
**వేతనాలు సవరించాలని సిఫారసు**

న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలు లభిస్తుండడంపై పార్లమెంటరీ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. కార్మికుల వేతనాలు సవరించాలని, వాటిని ద్రవ్యోల్బణ రేటుకు అనుగుణంగా ధరల సూచీతో అనుసంధానం చేయాలని సూచించింది. గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటు చేసిన కమిటీ ఉపాధి హామీ పథకం వేతన రేటుపై ఇటీవల లోక్‌సభకు తన నివేదికను అందజేసింది. పథకంలో కనీస పనిదినాలను 100 నుంచి 150కి పెంచాలని కూడా కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉలకా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. 2006లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. అప్పటి నుంచి 2011-12 వరకూ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన కనీస వేతనాల ఆధారంగానే వేతన రేటును నిర్ణయించారు. 2011-12 నుంచి వ్యవసాయ కార్మికుల వినియోగ ధరల సూచీ (సిపిఐ-ఎఎల్)ని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వమే వేతన రేట్లను నిర్ణయించడం మొదలు పెట్టింది. ఈ సూచీ ఆహార వస్తువులకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అయితే గ్రామీణ ప్రాంత వినియోగ ధరల సూచీ (సిపిఐ %-% రూరల్) ఆధారంగా కార్మికుల వేతనాలను నిర్ణయిస్తే సబబుగా ఉంటుందని 2015లో ఆర్థికవేత్త మహేంద్ర దేవ్ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ, 2018లో గ్రామీణాభివృద్ధి శాఖ సీనియర్ అధికారి నగేష్ సింగ్ నేతృత్వంలో ఏర్పడిన మరో కమిటీ అభిప్రాయపడ్డాయి. ద్రవ్యోల్బణ ప్రభావం నుండి ఈ సూచీ వేతనాలకు రక్షణగా నిలుస్తుందని తెలిపాయి. ఆహార, ఇతర సేవలపై పెట్టే వ్యయాలకు ఈ సూచీ సమాన ప్రాధాన్యత ఇస్తుందని చెప్పాయి.ఏ పనికైనా రోజుకు కనీసం రూ.375 వేతనం ఇవ్వాలని 2018లో కార్మిక ఆర్థికవేత్త అనూప్ శతపతి నేతృత్వంలో ఏర్పడిన కమిటీ సిఫారసు చేసింది. కాగా ఉపాధి పథకం కార్మికులకు ప్రస్తుతం నామమాత్రపు వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా ఆలస్యంగా అందుతున్నాయని పార్లమెంటరీ కమిటీ ఎత్తిచూపింది. కార్మికుల వలసలకు ఇది కూడా ఓ కారణమని తెలిపింది.ప్రతి కుటుంబానికీ ఏడాదికి కనీసం 150 పనిదినాలు కల్పించాలన్న పౌర సమాజ బృందాల డిమాండుకు కమిటీ గతంలోనే మద్దతు తెలిపింది. పనిదినాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతి ఇచ్చామని గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ కమిటీకి తెలియజేసింది. అయితే అదనపు పనిదినాలకు చెల్లించే వేతనాల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి ఉంటుంది. ఈ సమాధానంపై పార్లమెంటరీ కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. చట్ట సవరణ ద్వారా పనిదినాలను పెంచి, ఆ నిబంధనను దేశంలోని అన్ని రాష్ట్రాలకూ వర్తింపజేయాల్సింది గ్రామీణాభివృద్ధి శాఖేనని స్పష్టం చేసింది. ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానాన్ని తప్పనిసరి చేయకూడదని, దానికి బదులు ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని రూపొందించాలని కూడా కమిటీ సూచించింది.

# ఎయిడ్స్ కు టీకా...




లండన్, జనవరి 03,: ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధికి టీకా వచ్చేసింది. ఈ టీకా కోసం ప్రపంచం కొన్ని సంవత్సరాలుగా కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తోంది. 2000 నుంచి 2008 వరకు ప్రపంచం మొత్తం ఎయిడ్స్ అంటే భయపడిపోయింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.ఆసియా, ఆఫ్రికా అని తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ నివారణ పై.. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసింది. బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. నాడు పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా అనే యాడ్ విస్తృతంగా ప్రచారం, ప్రసారం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. అయితే ఎయిడ్స్ వల్ల నాటి రోజుల్లో లక్షలాది మంది చనిపోయారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో చాలామంది కన్నుమూశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సామాజికంగా బహిష్కరించడంతో నరకం చూశారు. అందువల్లే ఎయిడ్స్ పై ప్రపంచ దేశాలు యుద్ధం ప్రకటించాయి. నివారణకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే సెలబ్రిటీలు తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణ పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమవంతుగా వివరించే ప్రయత్నం చేశారు.2009 తర్వాత జరిగిన పరిశోధనల అనంతరం ఎయిడ్స్ నివారణకు మందులు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఎయిడ్స్ తగ్గకపోయినప్పటికీ.. రోగి జీవిత కాలాన్ని పెంపొందించే అవకాశం దక్కింది. పరిశోధనలు నిత్యం జరగడం వల్ల కొత్త కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని మందులు అందుబాటులోకి వచ్చినా ఎయిడ్స్ నివారణ మాత్రమే సాధ్యమైంది. రోగి జీవితకాలం పెంపొందించడం మాత్రమే సాధ్యపడింది. కానీ ఎయిడ్స్ నిర్మూలన అనేది వీలు కాలేదు. అయితే ఇప్పుడు ప్రపంచానికి శుభవార్త చెప్పే విధంగా ఎయిడ్స్ శాశ్వత నిర్మూలనకు వ్యాక్సిన్ వచ్చింది. గిలీడ్ సైన్సెస్ అనే సంస్థ అనే టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ టీకా 20 లక్షల మంది దాకా చేరుతుంది. దక్షిణాఫ్రికా, టాంజానియా ప్రాంతాలలో ఈ వ్యాక్సిన్ కు సంబంధించి ట్రయల్ నిర్వహించారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా, టాంజానియా లో ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరణాలు కూడా అదే సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ఇక్కడ ట్రయల్స్ నిర్వహించారు. అవి విజయవంతం కావడంతో ఎయిడ్స్ టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. ప్రతి ఏడాది రెండుసార్లు ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీని ధర ఎంత అనేది బయటికి చెప్పలేదు. వ్యాక్సిన్ బయటికి రావడంతో.. మరో మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. రకరకాల అపహాలు చెలరేగుతున్నాయి. వ్యాక్సిన్ ధర పేదలకు అందుబాటులో ఉండదని.. కేవలం శ్రీమంతులకు మాత్రమే దీనిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని.. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆరోగ్య విభాగం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ వ్యాక్సిన్ ను పేద దేశాలకు ఉచితంగా అందించాలనే డిమాండ్లు మొదలయ్యాయి. అయితే ఈ వ్యాక్సిన్ ను కేవలం గిలీడ్ సైన్సెస్ మాత్రమే అభివృద్ధి చేసిన నేపథ్యంలో.. దానికి మాత్రమే పేటెంట్ రైట్స్ ఉంటాయని తెలుస్తోంది.

# సింహపురిలో.. కాకాణి వర్సెస్ సోమిరెడ్డి

నెల్లూరు, : మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మధ్య పొలిటికల్ ఫైట్ ప్రతీ రోజు క్లైమాక్స్ రేంజ్‌లోనే ఉంటోంది. ఒక ఇష్యూ పోతే మరో ఇష్యూ. ఏదో ఒక టాపిక్‌తో రాజకీయం రగడను రాజేస్తూనే ఉన్నారు. సబ్జెక్ట్..నియోజకవర్గానికి చెందిందా..రాష్ట్రస్థాయి అంశమా..ఇద్దరి పర్సనల్ టాపిక్కా..అంశమేదైనా డైలాగ్ వార్ మాత్రం తప్పదు. ఇద్దరి నాయకుల్లో ఎవరో ఒకరు మీడియా ముందుకు వచ్చేస్తారు. డైలాగ్‌లు పేల్చి వెళ్లిపోతారుకాకాణి కన్నా ముందుగా సోమిరెడ్డి మీడియా ముందుకు వస్తే..వెంటనే నేనున్నానంటూ కాకాణి సీన్‌లోకి ఎంటర్ అయిపోతారు. అదే కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందుగా మీడియా ముందుకు వస్తే..మై హూనా అంటూ గట్టిగానే కౌంటర్ ఇచ్చేస్తారు సోమిరెడ్డి. వీరిద్దరి మాటల్లో వాస్తవం ఉందా.? లేదా.? అనేది పక్కన పెడితే మాటల యుద్ధం మాత్రం ఓ రేంజ్‌లో కంటిన్యూ అవుతూనే ఉంది. ఇలా దశాబ్దానికిపైగా వీరి మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతోంది. గతంలో వీరిద్దరి మధ్య లిక్కర్, నకిలీ డాక్యుమెంట్స్, కోర్టు కేసులపై వివాదాలు, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్, బెంగళూరు రేవ్ పార్టీ వంటి టాపిక్స్ పై మాటల యుద్ధం జరగ్గా..లేటెస్ట్‌గా ఎమ్మెల్యే సోమిరెడ్డిపై కాకాణి చేసిన అవినీతి ఆరోపణలు కాక రేపుతున్నాయి. అంతేకాదు రెండు రోజుల క్రితం కరెంటు చార్జీలపై వైసీపీ చేపట్టిన ఆందోళనలు..ఇద్దరి నేతల మధ్య మాటల యుద్ధానికి తెరతీశాయి.ఇరిగేషన్, మట్టి పనులు, ఉద్యోగుల బదిలీలలో ఎమ్మెల్యే సోమిరెడ్డి..ఎన్నో అవినీతి, అక్రమాలు చేశారని..ఓ ప్రముఖుడు సీఎం అపాయింట్మెంట్ ఇప్పించమని అడిగితే అతడ్ని గోల్డ్ లంచం అడిగాడని కాకాణి ఆరోపించారు. సోమిరెడ్డి వాట్సాప్ కాల్ లిస్ట్ బయటపెడితే విషయాలన్నీ బయటకు వస్తాయంటున్నారు. అంతటితో ఆగని కాకాణి..అవినీతి అక్రమాలకు పాల్పడలేదని కాణిపాకంలో ప్రమాణం చేయాలని సోమిరెడ్డికి సవాల్ చేశారుకాణిపాకంలో ప్రమాణం చేయాలంటూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేసి రెండు వారాలైనా సోమిరెడ్డి స్పందించలేదు. దీంతో సీఎం చంద్రబాబు అయినా సోమిరెడ్డి చేత కాణిపాకంలో ప్రమాణం చేయించాలని కాకాణి మరోసారి డిమాండ్ చేశారు. దీంతోపాటు పెరిగిన కరెంటు చార్జీలపై వైసీపీ శ్రేణులు చేసిన పోరుబాట సక్సెస్ అయిందని..చంద్రబాబు లాగా జగన్ అబద్ధాలు చెప్పి ఉంటే..జగన్ జీవితాంతం సీఎం ఛైర్‌లో ఉండేవారన్నారు కాకాణి.దీంతో వెంటనే ఎమ్మెల్యే సోమిరెడ్డి.. మీడియా ముందుకు వచ్చి కౌంటర్ చేశారు. కాకాణి తనపై చేసిన అవినీతి అక్రమాల ఆరోపణలపై పెద్దగా స్పందించని సోమిరెడ్డి..కరెంట్ చార్జీలపై వైసీపీ చేసిన నిరసనలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఐదేళ్లలో జగన్ పదిసార్లు కరెంటు చార్జీలు పెంచారని మండిపడ్డారు. ఇక కాకాణి కామెంట్స్‌పై ప్రశ్నిస్తే.. ఆయన ఆరోపణలు ఎప్పుడూ ఉండేవే కదా అన్నట్లుగా కొట్టి పారేశారు సోమిరెడ్డి.ఇలా సుదీర్ఘకాలంగా వీరి మధ్య జరుగుతున్న ఈ మాటల యుద్ధం, పొలిటికల్ వార్ చూస్తుంటే..ఈ ఇద్దరు నేతలు రాజకీయాల్లో ఉన్నంత వరకు ఫైట్ కొనసాగుతూనే ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. ఈ ఇద్దరి డైలాగ్ వార్‌తో సర్వేపల్లి రాజకీయం కూడా ఎప్పుడూ లైమ్ లైట్‌లో ఉంటూ వస్తోంది.

# బుర్ఖా ధరించకపోతే విడాకులు.. కుదరదన్న హై కోర్టు


అలహాబాద్: భార్య బుర్ఖా ధరించపోయినంత మాత్రాన విడాకులు ఇవ్వడానికి కుదరదని అలహాబాద్ హై కోర్టు చెప్పింది. బహిరంగ ప్రదేశాల్లో భార్య ముఖం చూపిస్తూ తిరగడాన్ని ఓ భర్త మానసిక వేధింపులు గా పేర్కొంటూ తనకు విడాకులు మంజూరు చేయాలని హై కోర్టును ఆశ్రయించాడు. కానీ బుర్ఖా ధరించకపోవడం మానసిక వేధింపులకు సమానం కాదని హై కోర్ట అభిప్రాయపడింది. కానీ ఇతర కారణాలతో ఈ కేసులో విడాకులు మంజూరు చేసే అవకాశాలున్నాయని సూచనలు చేసింది.అలహాబాద్ హై కోర్టుకు చెందిన జస్టిస్ సౌమిత్ర దయాల్ సింగ్, జస్టిస్ డొనాది రమేష్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు ఒక భర్త తన భార్య నుంచి విడాకులుతో దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణ చేసింది. తన భార్య తనను చాలా కాలం క్రితమే వెళ్లిపోయిందని.. మానసికంగా వేధించిందని సదరు భర్త పిటీషన్ లో పేర్కొన్నాడు.ఈ కేసుల భర్త తరఫున లాయర్ వాదిస్తూ.. సదరు భార్య బుర్ఖా ధరించకుండా మార్కెట్ వెళుతుందని, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పరపురుషులతో తిరుగుతుందని.. ఇదంతా తన భర్తను మానసికంగా వేధించడానికే చేసిందని ఆరోపించారు. దీనిపై హై కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పందిస్తూ.. "భార్యకు కూడా సొంత నిర్ణయాలు తీసుకునే అధికారులు ఉన్నాయి. ఆమె సమంజంలో బుర్ఖా ధరించకుండా తిరిగేందుకు ఆమెకు అన్ని హక్కులున్నాయి. అయితే ఆమె వివాహేతర సంబంధం, లేదా చట్టాలను, నైతిక విలువలను ఉల్లంఘించడం చేస్తేనే మానసికంగా వేధించినట్లు అవుతుంది. భార్యభర్తలిద్దరికీ సొంత అభిప్రాయాలుంటాయి. కానీ వాటిని ఎదుటి వ్యక్తిపై బలవంతంగా రుద్దితే అది మానసిక కృ?రత్వాన్ని చూపుతుంది. ఇవన్నీ ఇద్దరి మధ్య భేదాభిప్రాయాల వల్ల ప్రారంభమవుతాయి. వీటని మానసక వేధింపులుగా గుర్తించడం కష్టం " అని తెలిపింది.అయితే ఈ కేసులో ఇంతకుముందు విచారణ చేపట్టిన ఫ్యామిలీ కోర్టు తీర్పును అలహాబాద్ హై కోర్టు సమర్థించింది. భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు భర్త ఆరోపణలు చేశారే తప్ప నిరూపించేలేదని చెప్పింది. ముస్లిం మతానికి చెందిన ఈ దంపతుల విడాకులు కేసులో భార్య ఒక పంజాబీ బాబాతో వివాహేతర సంబంధం పెట్టుకుందని భర్త ఆరోపణలు చేశాడు. కానీ వాటిని నిరూపిస్తూ సరైన ఆధారాలు కోర్టు ముందు ప్రవేశ పెట్టలేదు.అయితే హై కోర్టు సదరు భర్తకు కొన్ని సూచనలు చేసింది. ఈ కేసులో భార్య చాలా కాలంగా భర్త నుంచి విడిపోయి వేరుగా జీవిస్తోంది. ఆమెను భర్త కాపురం కోసం పిలిచినా రాలేదు కనుక ఈ కారణాల చేత విడాకులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. పైగా భార్య ఒక ప్రభుత్వ టీచర్ ఉద్యోగం చేస్తోంది. భర్త ఒక ఇంజినీర్. దీంతో ఈ కేసులో భరణం లాంటి కోణం కూడా లేదని.. ఇద్దరికీ పుట్టిన సంతానం.. ఒక కొడుకు ఇప్పుడు 29 ఏళ్ల యువకుడు కాబట్టి.. అతని కస్టడీ సమస్యలు కూడా లేవని అభిప్రాయపడింది.

# విశ్వజ

# సప్తసాగరాలే లక్ష్యంగా..!

## మనం స్వేచ్ఛగానే ఉన్నామా?

మనకు ఇష్టం వచ్చిన మతాన్ని మనం అనుసరిస్తాం. నచ్చిన రాజకీయ పార్టీకి ఓటు వేస్తాం. నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకుంటాం. నచ్చిన ప్రదేశంలో జీవిస్తాం. ప్రజాస్వామ్యం పుణ్యమా అని మనకు అంత స్వేచ్ఛ ఉంది. మన దేశ చరిత్రలో కనీవినీ ఎరుగనంత సేవ్ఛను ఈనాడు అనుభవిస్తున్నామంటే అతిశయోక్తి కాదు. మరి మనం నిజంగానే స్వేచ్ఛగా ఉన్నామా?



జిడ్డు కృష్ణమూర్తి దృష్టిలో ఈ స్వేచ్ఛ కేవలం ఒక భ్రాంతి మాత్రమే. నిజానికి మనం ఎన్నో ప్రభావాలకు లోనై ఉంటాము. ఉదాహరణకు, మన వృత్తికి సంబంధించిన నిర్ణయం వెనుక ఎన్నో ఆదర్శాలు, ఆశలు, దురాశలు, దేశకాల పరిస్థితులు గుప్తంగా ఉంటాయి. మనం ప్రేమించి పెళ్ళి చేసుకొనే వ్యక్తి కూడా అంతే. అసలు అందం అనే భావం మీద ఎన్నో ప్రభావాలు కనిపిస్తాయి. ఈ ప్రభావాలకు అతీతమైన అందం ఏదైనా ఉంటుందా? అనేది ఒక పెద్ద వివాదాంశం. "మనిషి తీసుకొనే నిర్ణయాల మీద ఈ ప్రభావాలు ఉన్నంతకాలం... మనిషిని స్వేచ్ఛాజీవి అనడానికి వీలు లేదు" అనేది కృష్ణమూర్తి మనకు తెలియజేసే ఒక ముఖ్యమైన సత్యం. అంటే... అన్ని ప్రభావాలను వదిలించుకున్న తరువాతే మనిషికి స్వేచ్ఛ వస్తుంది. మన పెంపకం, చదువుకున్న పుస్తకాలు (అది భగవద్గీత కావచ్చు, కమ్యూనిస్ట్ మేనిఫెస్టో కావచ్చు), నేర్చుకున్న సిద్ధాంతాలు, విద్యలు, మన అనుభవాలు, సమకాలీన పరిస్థితులు, మన సమాజం, మన వాతావరణం, చివరకు మనం తీసుకొనే ఆహారం... వీటన్నిటి ప్రభావం మన చైతన్యం మీద ఉంటుంది. ఈ ప్రభావాలను మనం ప్రయత్నపూర్వకంగా వదిలించుకోవచ్చు. మన చైతన్యాన్ని శుభ్రపరచుకోవచ్చు. అయితే అంతమాత్రాన మనకు నిజమైన స్వేచ్ఛ రాదు. మనిషి చైతన్యం మీద ఇంకొక లోతైన ప్రభావం ఉంటుంది.

కొందరు తత్త్వవేత్తల దృష్టిలో మనిషి ఆలోచించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటున్నప్పుడు... అతడు ఒక స్వేచ్ఛాజీవి. కానీ ఈ ప్రతిపాదనలో ఉన్న దోషాలను కృష్ణమూర్తి చూపిస్తారు. ఆలోచనలలోని అంశాలన్నీ మనం గతంలో జ్ఞానేంద్రియాల ద్వారా సంపాదించిన విషయాలే. వీటన్నిటి సాయంతో మనం... అంటే మన చైతన్యం ఆలోచించగలుగుతుంది. అంటే 'ఆలోచించడం' అనే ఒక ప్రక్రియ... గతానికి బద్ధమై, గతంలోనే పరిభ్రమిస్తూ ఉంటుంది. గతాన్ని అధిగమించలేని ఆలోచనా ప్రక్రియకు స్వేచ్ఛ ఉండే అవకాశం లేదు. అయితే మనిషి చైతన్యంలో మరో రెండు ప్రగాఢమైన ప్రభావాలు ఉంటాయి, అవి: అహంకారం అంటే 'నేను' అనే భావం, అలాగే కాలం. ఇవి ఆలోచనల్లో పుట్టే అతి క్లిష్టమైన రెండు ప్రభావాలు. అంటే కేవలం ఉపరితలంలో ఉండే పెంపకం, చదువు లాంటి ప్రభావాలను వదిలించుకున్నంతమాత్రాన మనిషికి స్వేచ్ఛ రాదు. మనిషి చైతన్యం ఆలోచనను, అహంకారాన్ని, కాలాన్ని కూడా నిశ్శేషంగా నిర్మూలించాలి. అప్పుడే అతనికి పరిపూర్ణమైన స్వేచ్ఛ లభిస్తుంది. "ఈ మూడింటిని ఒక్క క్షణంలో అధిగమించాలి. నెలల తరబడి, సంవత్సరాల తరబడి చేసే సాధన ద్వారా కాదు. దీనికి వేరే మార్గం ఏదీ లేదు అంటారు" కృష్ణమూర్తి. 'అది ఎలా సాధ్యం?' అనేదే అసలు ప్రశ్న. క్లిష్టమైన శేషప్రశ్న.

"ఈత కొలనులో నా ప్రయాణం చాలా విచిత్రంగా ప్రారంభమైంది. ఒకప్పుడు నాకు నీళ్లంటే చచ్చేంత భయం. అలాంటిది నేడు మహాసముద్రాల్లో ఈదేస్తున్నానంటే ఒక్కోసారి నాకే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, వ్యాపారంలో నష్టంతో మానసిక ఒత్తిడుల నేపథ్యంలో...



సంకల్పం

నాలుగు పదులు దాటిన వయసులో ఈత మొదలుపెట్టారు. కానీ నేడు గజ ఈతగాళ్లను మించిపోయారు. అలలకు ఎదురెళ్లి రికార్డులెన్నో బద్దలు కొట్టారు. యాభై ఒక్క ఏళ్ల వయసులో తాజాగా విశాఖ నుంచి కాకినాడకు బంగాళాఖాతంలో ఈత ప్రారంభించారు... గోలి శ్యామల. విరామ సమయంలో ఈ యాత్ర గురించి... ఒకప్పటి సాధారణ గృహిణి... ఇప్పుడు సాహసనారిగా మారిన ప్రస్థానం గురించి ఆమె 'నవ్య'తో ఇలా చెప్పుకొచ్చారు.

"ఈత కొలనులో నా ప్రయాణం చాలా విచిత్రంగా ప్రారంభమైంది. ఒకప్పుడు నాకు నీళ్లంటే చచ్చేంత భయం. అలాంటిది నేడు మహాసముద్రాల్లో ఈదేస్తున్నానంటే ఒక్కోసారి నాకే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, వ్యాపారంలో నష్టంతో మానసిక ఒత్తిడుల నేపథ్యంలో తీవ్ర అనారోగ్యం పాలయ్యాను. కోమాలోకి వెళ్లాను. ఆసుపత్రి మంచం మీద గట్టి నిర్ణయం తీసుకున్నాను... తిరిగి హాస్పిటల్ గడప తొక్కకూడదని. అదే సమయంలో వేసవి శిబిరం జరుగుతుంటే వెళ్లాను. ఆరోగ్యకరమైన జీవనయానం కోసం ఈత ప్రారంభించాను. అలా అనూహ్యంగా మొదలైన ఈత నేడు నా జీవితంలో



భాగమైపోయింది. ఎన్నో మైలు రాళ్లను దాటి... నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. మాది తూర్పుగోదావరి జిల్లా సామర్ల కోట అయినా రెండున్నర దశాబ్దాల కిందటే హైదరాబాద్‌లో స్థిరపడ్డాం.

అలా మొదలైంది...

మాకు ఒక యానిమేషన్ స్టూడియో ఉండేది. ఇంటి పనులతో పాటు స్టూడియో కూడా చూసుకొనేదాన్ని. ప్రొడ్యూసర్‌గా, క్రియేటివ్ డైరెక్టర్‌గా, రైటర్‌గా సొంతంగా చాలా యానిమేషన్ చిత్రాలు చేశాను. అందులో నష్టాలు రావడంతో స్టూడియో మూసేయాల్సివచ్చింది. అది నన్ను తీవ్ర మానసిక ఒత్తిడిలోకి నెట్టింది. దాంతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. వీటన్నిటి నుంచి బయటపడటానికి నేను ఎంచుకున్న మార్గమే స్విమ్మింగ్. ఈత కొలనులోకి దిగాక స్విమ్మింగ్‌పై ఇష్టం పెరిగింది. దీంతో పోటీల వైపు దృష్టి పెట్టి, సాధన మొదలుపెట్టాను. మూడు నెలలకే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. కాంస్య పతకం నెగ్గాను. అది నాలో ఆత్మవిశ్వాసం నింపింది. ఆ తరువాత నుంచి వెళ్లిన ప్రతి పోటీలో పతకాలు గెలుస్తూనే ఉన్నాను.

నిరుత్సాహపరిచినా...

ఈతలో మంచి నైపుణ్యం సాధించాక సాహస క్రీడలపై దృష్టి పెట్టాను. అందులో భాగంగానే 'ఓపెన్ వాటర్' ఈవెంట్‌లో పాల్గొన్నాను. ఇది జాతీయ స్థాయి పోటీ. 1.5 కిలోమీటర్లు. 2019లో విజయవాడ కృష్ణా నదిలో జరిగిన ఆ ఈవెంట్‌లో స్వర్ణ పతకం నెగ్గాను. ఆ తరువాత రెండేళ్లు కూడా తొలి స్థానం నాదే. ఓ ఆంగ్ల పత్రికలో ఇంగ్లిష్ చానల్ ఈదిన వ్యక్తి కథనం నాలో స్ఫూర్తి నింపింది. సప్త సముద్రాల్లో ఈత కొట్టాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. నా లక్ష్యం గురించి చెబితే సహచరులు తీవ్రంగా నిరుత్సాహపరిచారు. నా వయసుకు అంతటి సాహసం తగదని కొందరు సలహాలు ఇచ్చారు. అవేవీ పట్టించుకోలేదు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేశాను. అదే ఉత్సాహంతో అత్యంత క్లిష్టమైన బంగాళాఖాతంలోని పాక్ జలసంధిని ఈదాను. శ్రీలంకలోని తలైమన్నారు నుంచి తమిళనాడులోని ధనుష్కోటి వరకు 30 కిలోమీటర్ల దూరం ఇది. ఈ ఘనత సాధించిన తొలి తెలుగు మహిళను నేనే. అది నాలో ఎనలేని స్ఫూర్తి నింపింది. అదే ఏడాది అమెరికాలోని 36 కిలోమీటర్ల కాటలినా చానల్‌ను ఈదాను.

ఆ స్ఫూర్తితో...

లక్షద్వీపలో పర్యాటక అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రచారం నాకు ప్రేరణనిచ్చాయి. దానికి నావంతు ప్రయత్నంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో లక్ష ద్వీప్‌లో కిల్తాన్ ద్వీపం నుంచి అరేబియా మహాసముద్రంలో 38 కిలోమీటర్ల దూరంలో ఉన్న కద్మత్ ద్వీపానికి ఈత కొట్టాను. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిని నేనే. లక్షద్వీప్ పర్యాటక శాఖ, ఇతరుల మద్దతుతో దీన్ని పూర్తి చేశాను. అంతకుముందు కోల్‌కతా భగీరథ నదిలో 81 కిలోమీటర్లు, బిహార్‌లోని గంగా నదిలో 13 కిలోమీటర్లు ఈదాను.

విశాఖ నుంచి కాకినాడకు...

ప్రస్తుతం విశాఖ నుంచి కాకినాడకు బంగాళాఖాతంలో 150 కిలోమీటర్లు ఈదడానికి సిద్ధమయ్యాను. దానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకున్నాను. గత నెల 28న విశాఖ రామకృష్ణా బీచ్ వద్ద ఈ సాహస యాత్ర ప్రారంభమైంది. బుధవారానికి వంద కిలోమీటర్లు పూర్తయింది. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 4న పూర్తికావచ్చని అనుకొంటున్నాను. సముద్రంలో ఈతకు ప్రతికూల పరిస్థితులు ఎదురవడంవల్ల కాస్త ఆలస్యమైంది. ప్రతిరోజూ సూర్యోదయానికి ఈత ప్రారంభిస్తాను. సూర్యాస్తమయానికి ఆపేసి, రాత్రి విశ్రాంతి తీసుకొంటాను. నాకు సహకారంగా నేవీ బోటు వెంట వస్తోంది. గతంలో ఈ దారిలో ఈదినవారు ఎవరూ లేరు. నదులు ఈదేవారు కనిపిస్తుంటారు కానీ... మహాసముద్రాల్లో ఈదేవారు చాలా అరుదు. అదీ మహిళలు ఎవరూ లేరనే చెప్పాలి."

ఆర్వీ రమణమూర్తి, సామర్లకోట

ఘనతలు ఎన్నో...

నా ఈ ప్రస్థానంలో ఎన్నో అవార్డులు అందుకున్నాను. రికార్డులు అధిగమించాను. 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డ్స్, ఇంటర్‌నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో నా పేరు నమోదయింది. తెలంగాణా ప్రభుత్వం నుంచి 'అవుట్‌స్టాండింగ్ అచీవ్‌మెంట్' అవార్డు, 'వండర్ ఉమన్' అవార్డులు అందుకున్నాను. గత ఏడాది భారత్ ఒలింపిక్ సంఘం నుంచి కూడా పలు పురస్కారాలు నన్ను వరించాయి. ఇవన్నీ నాలో స్ఫూర్తి రగిలిస్తాయి.

# వ్యాపారం



## ఒప్పో రెనో 13 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు.. ఇవీ డిటెయిల్స్..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లను భారత్, సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారైంది. ఒప్పో రెనో 13 5జీతోపాటు ఒప్పో రెనో 13, ఒప్పో రెనో 13 ప్రో ఫోన్లను కూడా ఆవిష్కరిస్తారు. గతేడాది నవంబర్ నెలలో చైనా మార్కెట్లో ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లను ఆవిష్కరించారు. ఈ నెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లను ఆవిష్కరిస్తామని ఒప్పో తెలిపింది. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్, ఒప్పో ఇండియా ఈ-స్టోర్ ద్వారా ఈ ఫోన్లు విక్రయిస్తారు.

ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ లేదా 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. ఐవోరీ వైట్, లుమినియస్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ ఫోన్. ఒప్పో రెనో 13 ప్రో ఫోన్ 256 జీబీ స్టోరేజీ లేదా 512 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుందని ధృవీకరించారు. గ్రాఫైట్ గ్రే, మిస్ట్ లావెండర్ రంగుల్లో ఫోన్ అందుబాటులో ఉంటుంది.

ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లు సిగ్నల్ బూస్ట్ ఎక్స్ 1 చిప్స్ తోపాటు మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎస్వోసీ ప్రాసెసర్‌తో వస్తున్నాయి. ఏఐ బ్యాక్డ్ ఇమేజింగ్ ఫీచర్లు ఉంటాయి. 50-మెగా పిక్సెల్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా విత్ 3.5ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ అప్‌టూ 120ఎక్స్ డిజిటల్ జూమ్ ఉంటుంది. 80వాట్ల వైర్డ్ సూపర్ వూక్ చార్జింగ్ మద్దతుతో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఒప్పో రెనో 13 5జీ ఫోన్ 5600ఎంఏహెచ్ కెపాసిటీతో వస్తుంది.

## రిజర్వ్ బ్యాంక్ రూ.5000 నోట్లను తీసుకువస్తోందా? ఆర్బీఐ ఏం చెప్పింది?

దేశంలో రిజర్వ్ బ్యాంక్ ఇప్పటికే 2000 రూపాయల నోట్లను రద్దు చేసింది. ప్రజల్లో ఉన్న ఈ నోట్లను వెనక్కి తీసుకుంటోంది. ఇప్పటికే 98 శాతం వరకు రద్దయిన ఈ రూ.2 వేల నోట్లు బ్యాంకులకు చేరగా, ఇప్పుడు మరో వార్త వెలుగులోకి వస్తోంది. దేశంలో5000 రూపాయల నోట్లు ప్రవేశపెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఆర్బీఐ ఏం చెప్పిందో తెలుసా..?




కేంద్ర ప్రభుత్వం మళ్లీ గత బాటలోనే నడవబోతోందా? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుండి 5000 రూపాయల నోటు వస్తోంది? తాజాగా సోషల్ మీడియాలో బలమైన ఊహాగానాలు మొదలయ్యాయి. ఇలాంటి వార్తలపై సెంట్రల్ బ్యాంక్ (ఆర్‌బీఐ) స్వయంగా వెల్లడించింది. భారతదేశంలో 2000 రూపాయల నోటును నిలిపివేసినప్పటి నుండి, ఈ రకమైన ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కరెన్సీ విలువ 500 రూపాయలు. అందుకే ఇండియాలో కొత్త 5000 రూపాయల నోట్లు లాంచ్ అవుతున్నాయని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దేశ ద్రవ్య విధానాన్ని నిర్ణయించే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. భారతదేశంలో ఇంతకు ముందు 5000, 10000 రూపాయల నోట్లు ఉండేవి.

సోషల్ మీడియాలో 5000 రూపాయల నోట్లపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో RBI తన విధానాన్ని స్పష్టం చేసింది. అయితే అధిక విలువ కలిగిన నోట్లు భారత్‌కు కొత్త కాదు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 5000, 10000 రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. 1954లో 5000 రూపాయల నోటును భారత కరెన్సీలో చేర్చారు. 1978లో ప్రధాని మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని ప్రభుత్వం మొత్తం 1000, 5000, 10000 రూపాయల నోట్లను రద్దు చేయాలని నిర్ణయించింది. ఇంతకుముందు ఈ అధిక విలువైన నోట్లు భారతదేశంలో సుమారు 24 సంవత్సరాలుగా చెలామణిలో ఉన్నాయి.

రిజర్వ్ బ్యాంక్ ఏం చెప్పింది?

కొత్తగా ఆకుపచ్చరంగులో ఉండే రూ. 5000 నోటు గురించి ఆర్బీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ట్రెండింగ్‌లో ఉన్న సోషల్ మీడియా వెబ్‌సైట్లలో ప్రసారం అవుతున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. ఈ పుకార్లలో వాస్తవం లేదని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. 2000 నోట్లను మాత్రమే వెనక్కి తీసుకోవాలని ఆర్బీఐ నిర్ణయించింది. 5000 రూపాయల నోట్లపై తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది.

ప్రస్తుతం భారతదేశంలో 500, 200, 100, 50, 20,10 రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి . ప్రస్తుతం మోడీ ప్రభుత్వం భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యతను పెంచింది. డిజిటల్ చెల్లింపుల విధానంలో లావాదేవీలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం పౌరులను ప్రోత్సహిస్తోంది. యూపీఐ సైబర్‌స్పేస్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్లు ఇప్పుడు నోట్లను భర్తీ చేస్తున్నాయి. కరెన్సీ వార్తలపై ప్రభుత్వ వనరులను మాత్రమే విశ్వసించాలని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లను చూసి కంగారు పడవద్దని తెలిపింది.

### ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మళ్లీ తగ్గాయ్..!

భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4.112 బిలియన్ డాలర్లు తగ్గాయని భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుక్రవారం తెలిపింది. 2024 డిసెంబర్ 27వ తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4.112 బిలియన్ డాలర్లు నష్టపోయి 640.279 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ వెల్లడించింది. అంతకు ముందు డిసెంబర్ 20తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 8.478 బిలియన్ డాలర్లు పతనమై 644.391 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత కొన్ని వారాలుగా భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు పతనం అవుతున్నాయి. యూఎస్ డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో జోక్యం చేసుకుని డాలర్లు విక్రయిస్తున్నది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టానికి చేరుకున్నాయి.



ఈ నెల 27తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏస్) 4.641 బిలియన్ డాలర్లకు పతనమై 551.921 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వ్ నిల్వలు 541 మిలియన్ డాలర్లు తగ్గిపోయి 66.268 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) 12 మిలియన్ డాలర్లు తగ్గి, 17.873 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిల్వలు 4.217 బిలియన్ డాలర్లు యథాతథంగా కొనసాగాయి.

# ఆరోగ్యం

## తీపి పదార్థాలతో ఆరోగ్యానికి ముప్పు..స్వీట్స్ స్థానంలో ఇవి తీసుకుంటే మేలు!

న్యూఢిల్లీ : స్వీట్లు, తీపి పదార్థాలను అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరమని పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. మనం రోజూ తీసుకునే పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, డైరీ ఉత్పత్తుల్లో సహజమైన చక్కెరలు ఉండగా, అదనంగా తీసుకునే షుగర్ ఊబకాయం, మధుమేహం, హృద్రోగాల వంటి పలు అనారోగ్యాల బారినపడే ముప్పు పెంచుతుంది. అధిక చక్కెరతో కూడిన ఆహారానికి, హృద్రోగ మరణాలకు సంబంధం ఉందని జామా ఇంటర్నల్ మెడిసిన్ 2014 అధ్యయనం వెల్లడించింది. అధికంగా తీసుకునే చక్కెరలు శరీరంలో బ్లడ్ గ్లూకోజ్ లెవెల్స్‌ను పెంచడంతో ఎంతోమంది భారతీయులు ప్రీడయాబెటిక్ స్టేజ్‌కు చేరుకుంటున్నారని గత అధ్యయనాలు వెల్లడించాయి. అందుకే మనం ఎందుకు తీపిపదార్థాలను ఇష్టపడుతున్నాం..వాటిని ఎలా నియంత్రించాలనే దానిపై దృష్టిసారించాలి. ప్రేవుల్లో ఉండే బ్యాక్టీరియాలో సమతుల్యత లోపించడం వల్లే తీపి పదార్థాలను తినాలనే కోరిక పెరుగుతుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలిజస్ట్ డాక్టర్ సౌరవ్ సేథి ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలని ఇవి ప్రేవుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చూస్తాయి. క్రమంగా ఈ అలవాటు తీపిపదార్థాలపై మక్కువను అధిగమించేలా చేస్తుంది. యాపిల్స్, పియర్స్, అరటి, ఆరంజ్, కివీ, స్ట్రాబెర్రీస్, పీచ్, ప్లమ్స్, మామిడి, జామ, పుచ్చకాయ వంటి హై ఫైబర్ పండ్లను అధికంగా తీసుకోవాలని డాక్టర్ సేథి చెబుతున్నారు. రిఫైన్డ్ షుగర్‌ను తప్పనిసరిగా తీసుకోవాలనుకుంటే రోజుకు ఆరు టీస్పూన్లు మించకుండా చూసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది.

ఈ లక్షణాలు మీలో కూడ కనిపిస్తే

## ఆలస్యం చేయకండి.. లేదంటే ప్రమాదంలో పడ్డట్లే!



ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి మధుమేహం వస్తుంది. నిజానికి మధుమేహం రావడానికి అనేక కారణాలున్నాయి. కానీ మధుమేహం వెనుక ప్రధాన కారణం శారీరక శ్రమ లేకపోవడమేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఆహార అలవాట్లలో మార్పులు మధుమేహం వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతాయంటున్నారు. ఆల్కహాల్ తీసుకోవడం, అధికంగా జంక్ ఫుడ్ తినడం కూడా దీని వెనుక ప్రధాన కారకాలని అంటున్నారు. డయాబెటిస్‌తో బాధపడేవారు మీరు చేయవలసిన మొదటి పని జీవనశైలిని మార్చడం. పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం, యోగా వంటివి జీవితంలో ముఖ్య భాగంగా చేసుకోవాలి. అయితే మధుమేహాన్ని ఎలా నివారించాలి? దాని ప్రారంభ లక్షణాలు ఏమిటి? అనే విషయం చాలా మందికి తెలియదు. నిపుణుల మాటల్లో మీకోసం..

అధిక బరువు ఉన్నవారు, వంశ పారంపర్యంగా మధుమేహం ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అధిక బరువు, తప్పుడు ఆహారపు అలవాట్లు ఈ వ్యాధికి దారితీస్తాయి. అందుకు తొలుత బరువు తగ్గడానికి ప్రయత్నించాలి. మంచి ఆహారం తిసుకోవాలి. ఎక్కువ నీళ్లు తాగాలి. ఉదయం-సాయంత్రం వాకింగ్ చేయడం వల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రీ-డయాబెటిస్ లక్షణాలు?

చాలా ఆలస్యంగా ఈ వ్యాధి నిర్ధారణ అయ్యేంత వరకూ అప్రమత్తం అవరు. సాధారణంగా ఏ వ్యక్తిలోనైనా డయాబెటిస్ వచ్చే ముందు ప్రీ-డయాబెటిస్ లక్షణాలు కనిపిస్తాయి. కానీ అది సమయానికి గుర్తించాలి. ఆలస్యం చేస్తే వారిలో టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేందుతుంది. సాధారణ ప్రీ-డయాబెటిస్ లక్షణాల్లో ఒకటి ఆకలి పెరగడం లేదా తగ్గడం జరుగుతుంది, తీవ్రమైన అలసట, అధిక దాహం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పురుషులు లేదా మహిళల్లో మధుమేహం తలెత్తితే అది వారి హార్మోన్ స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ వచ్చిన మహిళల్లో హార్మోన్ స్థాయి తగ్గుదల కూడా కనిపిస్తుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా తినాల్సిన ఆహారాలు ఇవే..

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఫైబర్ ఎక్కువగా ఉండే అన్ని పండ్లను తినవచ్చు.. ముఖ్యంగా నారింజ, కివీ వంటి సీజనల్ పండ్లు మధుమేహ రోగులకు కూడా మేలు చేస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆల్కహాల్, వేయించిన ఆహారాలు, బియ్యం, బంగాళాదుంపలను అధికంగా తీసుకోవడం మానుకోవాలి. మామిడి, పైనాపిల్ వంటి తీయ్యగా ఉండే ఆహారాలు కూడా తినకూడదు.

## ఇలా చేస్తే బరువు తగ్గొచ్చని అనుకోవడం అపోహ మాత్రమే.. ఈ తప్పులు మీరు చేయకండి



నేటి జీవనశైలి కారణంగా అనేక మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. బరువు తగ్గడానికి అనేక పద్ధతులు అనుసరిస్తుంటారు. అయితే బరువు తగ్గే క్రమంలో కొన్ని అపోహలు కూడా తెలిసో తెలియకో అనుసరిస్తుంటారు. అవేంటో తెలుసుకుందాం..

నేటి జీవనశైలి కారణంగా అనేక మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. బరువు తగ్గడానికి అనేక పద్ధతులు అనుసరిస్తుంటారు. అయితే బరువు తగ్గే క్రమంలో కొన్ని అపోహలు కూడా తెలిసో తెలియకో అనుసరిస్తుంటారు. అవేంటో తెలుసుకుందాం..

బరువు పెరగడం వల్ల కలిగే నష్టాల్లో ఊబకాయం అత్యంత ప్రమాదకరమైనది. అధిక బరువు హై బీపీ, మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధులకు గురి చేస్తుంది. ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే అధిక మంది వీటి బారీన పడుతున్నారు.

బరువు తగ్గడంలో వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చాలా మంది భావిస్తారు. అందుకు తేలికపాటి ఆహారాన్ని అనుసరించవలసి ఉంటుందని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల ప్రయోజనం కంటే హాని ఎక్కువ కలుగుతుందని నిపుణులు అంటున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆహారం - వ్యాయామం మధ్య సమతుల్యత ఉండాలి. లేదంటే శరీరంలో శక్తి క్షీణించి గుండె బలహీనపడటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

బరువు తగ్గే క్రమంలో చాలా మంది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని భావిస్తారు. ఈ విధంగా చేయడం వల్ల శరీరంలో పోషకాల లోపం ఏర్పడవచ్చు. పోషకాహార లోపాల వల్ల మైకము, బలహీనతకు కారణమవుతాయి.

బరువు తగ్గాలనుకునే చాలా మంది వ్యక్తులు శీఘ్ర ఫలితాల కోసం భోజనాన్ని మానేస్తుంటారు. ఆహారాన్ని మానేయటం వల్ల పోషకాహార లోపానికి దారితీస్తుంది. అనేక తీవ్రమైన నష్టాలను దారి తీస్తుంది. అలాగే త్వరగా బరువు తగ్గడానికి సప్లిమెంట్లను తీసుకోవడానికి దూరంగా ఉండాలి. ఇది తక్షణ ఫలితాలను ఇస్తుంది. కానీ అనేక ప్రతికూల ప్రభావాలను కూడా చూపుతుంది.

## రోజుకో గ్రీన్ ఆపిల్ తింటే కలిగే ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు



రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు, గ్రీన్ యాపిల్స్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. యాపిల్స్‌లో డైటరీ ఫైబర్ కూడా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగులకు మద్దతు ఇస్తుంది. యాపిల్స్‌లోని పీచు ఒక ప్రీబయోటిక్‌గా పనిచేసి, జీర్ణాశయంలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోసి ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది. గ్రీన్ యాపిల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

రోజూ యాపిల్ తినడం వల్ల అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో యాపిల్స్ తప్పక తీసుకోవాలి. అలాగే, గ్రీన్ యాపిల్స్ కూడా ఆరోగ్యానికి చాలా మంది. ఇందులో పెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న యాపిల్స్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. యాపిల్స్‌లో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్‌తో సహా వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, రోగనిరోధక పనితీరును పెంచడంలో సహాయపడతాయి.రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు, గ్రీన్ యాపిల్స్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. యాపిల్స్‌లో డైటరీ ఫైబర్ కూడా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగులకు మద్దతు ఇస్తుంది.యాపిల్స్‌లోని పీచు ఒక ప్రీబయోటిక్‌గా పనిచేసి, జీర్ణాశయంలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోసి ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది. గ్రీన్ యాపిల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి మరియు టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

గ్రీన్ యాపిల్స్ సాపేక్షంగా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (GI) కలిగి ఉంటాయి. GI అనేది ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందనే దాని కొలమానం. తక్కువ GI ఉన్న ఆహారాలు జీర్ణమవుతాయి మరియు నెమ్మదిగా గ్రహించబడతాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్ తగ్గించి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. గ్రీన్ యాపిల్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు రక్త నాళాలు మరియు ధమనులకు నష్టం జరగకుండా నిరోధిస్తాయి.గ్రీన్ యాపిల్స్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు జ్ఞాపకశక్తి కోల్పోవడం మరియు చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

కట్ చేసిన ఉల్లి పాయలను ఫ్రిజ్ లో స్టోర్ చేస్తున్నారా..

## ఎన్ని రోగాలు వస్తాయంటే!



సాధారణంగా ఫ్రిజ్ ని ఆహర పదార్థాలు నిల్వ ఉంచడానికి ఉపయోగిస్తారు. ఫ్రిజ్ లో కొన్ని రకా ఆహార పదార్థాలను మాత్రమే ఉంచాలి. కానీ ఫ్రిజ్ వచ్చాక రెండు రోజులకు సరిపడగా ఒకేసారి వండుకుని ఫ్రిజ్ లలో స్టోర్ చేసుకుని తింటున్నారు. ఫ్రిజ్ లో మిగిలిన ఆహార పదర్థాల నుంచి.. అప్పుడే తెచ్చిన ఫ్రెష్ కూరగాయాలు ఇలా అన్నీ పెట్టేస్తున్నారు. అయితే ఫ్రిజ్ లో ఫ్రెష్ కూరగాయలతో పాటు కొన్ని రకాల ఆహారాలను పెట్ట కూడదట. ఇలా చేస్తే అవి కాస్తా విషంగా మారతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చాలా మంది పని త్వరగా అయిపోతుందని.. ఉల్లి పాయలను ఎక్కువగా కట్ చేసి ఫ్రిజ్ లో పెడుతూ ఉంటారు.

ఇన్ ఫెక్షన్ వస్తుంది:

ఇలా కట్ చేసిన ఉల్లి పాయలను ఫ్రిజ్ లో పెట్టడం వల్ల బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్ వస్తుందట. వాటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోనాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా కట్ చేసిన ఉల్లి పాయలను ఫ్రిజ్ లో ఉంచడం వల్ల చెడు వాసన వస్తుంది. ఆ స్మెల్ రిఫ్రిజిరేటర్ లో ఉంచిన ఇతర ఆహార పదార్థాలకు కూడా వ్యాపిస్తుంది. దీంతో అవి రుచిని కోల్పోతాయి.

పోషక విలువలు తగ్గి పోతాయి:

తరిగిన ఉల్లి పాయల్లో తేమ అనేది ఎక్కువగా ఉంటుంది. వీటిని రిఫ్రిజిరేటర్ లో పెట్టడం వల్ల వాటి ఆనియన్స్ క్రిస్పీ దనం కూడా కోల్పోతాయి. వాటికి అధిక తేమ తగలడం వల్ల అవి వ్యాధికారకాలకు దారి తీస్తాయి. అదే విధంగా ఉల్లి పాయల్లో పోషక స్థాయిలు కూడా తగ్గి పోతాయి. అవికాస్తా బ్యాక్టీరియాలకు పెరుగుదలకు దారి తీస్తాయి. తరిగిన ఉల్లి పాయలు రిఫ్రిజిరేటర్ చల్లని ఉష్ణోగ్రతలతో స్పందించగల ఎంజైమ్ లను కలిగి ఉంటాయి. ఈ ప్రతి చర్య సల్ఫరస్ సమ్మేళనాలు ఏర్పడటానికి దారి తీస్తుంది. ఎందుకంటే ఉల్లి పాయలు సల్ఫర్ ను కలిగి ఉంటాయి. ఆ ఉల్లి పాయలను మీ వంటల్లో అసహ్యకరమైన, చేదు రుచిని కలిగిస్తుంది. ఇవి గది ఉష్ణోగ్రత కంటే ఫ్రిజ్ లో అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఉల్లి పాయలు తొక్కలు కూడా కట్ చేసి పెట్ట కూడదు:

దానికి తోడు ఆనియన్స్ కట్ చేసి పై తోలు తీసేసి నిల్వ చేయడం వల్ల మరో ప్రమాదం పొంచి ఉంది. ఉల్లి పాయలు కట్ చేస్తే ఉంచితే.. పలు రకాల రసాయనాలు విడుదల అవుతాయి. ఇవి బ్యాక్టీరియాను ఆకర్షించి వాటి పెరుగుదలకు కారణం అయ్యే పోషకాలుగా మారతాయి. ఉల్లి పాయలను 40 డిగ్రీల ఫారెన్హీట్ లేదా ఫ్రిజ్ లోపల 4.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద సీలు చేసిన కంటైనర్ లో ఉంచడం ఉత్తమ మార్గం.

కొబ్బరి పాయసం ఇలా చేసుకుంటే..

## రుచితో పాటు హెల్త్ కూడా సొంతం!



పచ్చి కొబ్బరితో చేసే కొబ్బరి పాయసం ఎంతో రుచిగా ఉంటుంది. సాధారణంగా దీన్ని దేవుడికి ప్రసాదం పెట్టడానికి తయారు చేస్తారు. లేదా ఏదైనా స్పెషల్ డేస్ లో చేస్తారు. కొబ్బరి పాయసం తినడం వల్ల రుచితో పాటు ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు. ఎప్పుడూ ఒకే రకం పాయసం కాకుండా దీన్ని కూడా అప్పుడప్పుడూ తయారు చేసుకుంటూ ఉండొచ్చు. ఇంటికి గెస్టులు వచ్చినప్పుడు కూడా దీన్ని తయారు చేసి అప్పటికప్పుడు పెట్టొచ్చు. ఒక్కసారి కొబ్బరి పాయం తిన్న వాళ్లు మళ్లీ మళ్లీ అదే చేయమని అడుగుతారు. అంత టేస్టీగా ఉంటుంది కొబ్బరి పాయసం. ఇది చేసుకోవడం చాలా సింపుల్. అందులోనూ చలి కాలంలో తినడం వల్ల ఇమ్యూనిటీ లెవల్స్ పెరుగుతాయి. మరి ఈ కొబ్బరి పాయసాన్ని ఎలా తయారు చేస్తారు? కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరి పాయసానికి కావాల్సిన పదార్థాలు:

అరగంట పాటు నానబెట్టిన బాస్మతీ రైస్ లేదా సోనామసూరీ బియ్యం, పచ్చి కొబ్బరి, చిక్కటి పాలు, పంచదార, యాలకుల పొడి, కుంకుమ పువ్వు, సన్నగా తరిగిన డ్రై ఫ్రైట్స్.

కొబ్బరి పాయసం తయారీ విధానం:

ముందుగా ఒక మిక్సీ జార్ తీసుకోవాలి. అందులో ఒక టేబుల్ స్పూన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి వేసుకోవాలి. ఆ తర్వాత అర కప్పు కొబ్బరి ముక్కలను శుభ్రంగా కడిగేసుకోవాలి. వీటిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ నెక్ట్స్ వీటిని కూడా మిక్సీ జార్ లో వేసి.. మెత్తగా పట్టుకోవాలి. ఆ తర్వాత ఇప్పుడు లోతైన గిన్నె తీసుకుని.. రెండున్నర కప్పుల పాలు పోసి వేడి చేసుకోవాలి. మధ్య మధ్యలో పాలను కలుపుతూ ఉండాలి. పాలు చిక్కగా దగ్గర పడుతున్నాయి అనుకున్నాక.. మిక్సీ పట్టుకున్న కొబ్బరి మిశ్రమాన్ని వేసుకోవాలి. దీనిని దగ్గర పడే వరకూ కలుపుతూ ఉండాలి.

కొబ్బరి పాలల్లో బాగా ఉడికిన తర్వాత పావు కప్పు పంచదార వేసి బాగా కలుపు కోవాలి. పంచదార కరిగిన తర్వాత కుంకుమ పువ్వు, యాలకుల పొడి కొద్ది కొద్దిగా వేసుకుని బాగా కలుపు కోవాలి. దీనిని మరో రెండు నిమిషాల పాటు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఆ తర్వాత మీకు కావాల్సినన్ని డ్రై ఫ్రూట్స్ వేసుకుని చల్లుకుని.. సర్వింగ్ బౌల్ లో సర్వ్ చేసుకోవాలి. అంతే ఎంతో టేస్టీ అండ్ హెల్దీ కొబ్బరి పాయం సిద్ధమవుతుంది. ఇంకెందుకు లేట్ మీరు కూడా ఒకసారి రెడీ ట్రై చేయండి.

## దంతాల ఆరోగ్యానికి కాఫీ, టీ..రెండింటిలో ఏది బెటర్..!

న్యూఢిల్లీ : మనలో చాలా మందికి కాఫీ, టీ తాగనిదే రోజు ప్రారంభం కాదు. కాఫీ, టీలు మన దైనందిన జీవితంలో అంతర్భాగం కావడంతో పాటు మితంగా తీసుకుంటే ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. అయితే నోటి ఆరోగ్య సంరక్షణ విషయానికి వస్తే కాఫీ, టీలతో కొన్ని జాగ్రత్తలు తప్పవు. దీర్ఘకాలం కాఫీ, టీలు అధికంగా తీసుకుంటే దంతాలపై మరకలు రావడం గమనించవచ్చు. డార్క్ కలర్‌లో ఉండే కాఫీతో దంతాలపై మరకలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇక కాఫీతో పోలిస్తే టీలో మరకలు ఏర్పరిచే గుణం తక్కువగా ఉంటుంది.

ఇక రోజుకు ఎన్నిసార్లు టీ, కాఫీలు తాగుతున్నాము, నోటి పరిశుభ్రత వంటి అంశాలపైనా పంటిపై మరకలు ఏర్పడటం అనేది ఆధారపడిఉంటుంది. ఇక దీర్ఘకాలంగా కాఫీ, టీలు తాగే వారిలో పంటి ఎనామిల్ బలహీనపడే అవకాశం ఉంది. ఈ రెండింటిలో ఆమ్లాలు ఉండే క్రమంలో దంతక్షయం, సెన్సిటివిటీ సమస్యలు తలెత్తుతాయి. టీతో పోలిస్తే కాఫీలో తక్కువ పీహెచ్ ఉండటంతో ఇది అసిడిటీని అధికంగా ప్రేరేపిస్తుంది. ద

ఈరకంగా కాఫీతో పోలిస్తే టీ ఎనామిల్‌ను పెద్దగా దెబ్బతీయదు. కాఫీ, టీల్లో షుగర్‌లను అధికంగా జోడిస్తే ఆ మేరకు అసిడిటీ లెవెల్స్ పెరుగుతాయి. దంత ఆరోగ్యం గురించి ఆలోచించే వారు అధికంగా చక్కెర, ఇతర ఫ్లేవర్‌లను జోడించడం మంచిది కాదు.

కాఫీ, టీల్లో ఉండే కేఫిన్ నోటి పరిశుభ్రతను పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ఇది నోరు పొడిబారేలా చేస్తుంది. నోటిలో ఆమ్లాలను బ్యాలెన్స్ చేసే సలీవాను కేఫిన్ తగ్గిస్తుంది. కాఫీ లేదా టీ ఏది తీసుకున్న కొన్ని జాగ్రత్తలతో నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నోటి పరిశుభ్రతను కాపాడుకునేందుకు రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలి. కాఫీ, టీల్లో అధికంగా చక్కెర వాడకాన్ని నివారించాలి. దంతాలపై మరకలు ఏర్పడకుండా, ఎనామిల్ దెబ్బతినకుండా ఉండేందుకు టీ, కాఫీలను పరిమితంగా తీసుకోవాలి. టీ, కాఫీలను సేవించిన తర్వాత నోటిని శుభ్రంగా క్లీన్ చేసుకోవాలి. తరచూ వైద్యుడిని సంప్రదిస్తూ డెంటల్ చెకప్స్ చేయించుకోవాలి.

## మధుమేహంతో బాధపడేవారు పసుపు, అల్లం, దాల్చిన చెక్క.. తిన్నారంటే



మధుమేహంతో బాధపడేవారు తినడం, త్రాగడం విషయంలో పరిమితులు పాటించాలి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక క్యాలరీలు ఉండే చక్కెర ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. కార్బోహైడ్రేట్ కలిగిన ఆహారాలు కూడా అంత మంచిది కాదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలను మాత్రమే తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి.

మధుమేహంతో బాధపడేవారు తినడం, త్రాగడం విషయంలో పరిమితులు పాటించాలి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక క్యాలరీలు ఉండే చక్కెర ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. కార్బోహైడ్రేట్ కలిగిన ఆహారాలు కూడా అంత మంచిది కాదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలను మాత్రమే తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి.

వ్యాయామంతో పాటు ఆహారంపై పూర్తి నియంత్రణ ఉంటే షుగర్ గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు, రోజువారీ ఆహారంలో కొన్ని మసాలా దినుసులను చేర్చడం వల్ల మధుమేహాన్ని నిరోధించవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.. అల్లం టీ తాగడం అలవాటు చేసుకుంటే మధుమేహానికి దూరంగా ఉండవచ్చు. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అలాగే ఈ హెర్బ్ ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో మెంతిగింజలు నానబెట్టిన నీటిని త్రాగాలి. కావాలంటే మెంతికూరను ఆహారంలో తినొచ్చు. మెంతులు మధుమేహాన్ని అదుపులోకి తీసుకురావడంలో సహాయపడతాయి. వీటిని ప్రతిరోజూ తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు.

దాల్చిన చెక్క మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. దాల్చిన చెక్క పొడి కలిపిన ఆహారాన్ని తినడం వల్ల తీపి తినాలని అనిపించదు. అలాగే, ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తాయి.

## ఆకస్మిక మరణాలకు వ్యాక్సినే కారణమా.? ICMR అధ్యయనంలో ఆసక్తికర విషయాలు



మార్చురీలు వందలాది శవాలతో నిండిపోయాయి. స్మశాన వాటికల ముందు శవాలను లైన్‌లో పెట్టే దుస్థితి వచ్చింది. చరిత్ర ఎన్నడూ చూడని ఘోరమైన పరిస్థితులకు కారణంగా నిలిచిన కరోనా మహమ్మారి.. ఆరోగ్యాలపై కూడా తీవ్ర దుష్ప్రభావాలను చూపింది. ఇక కోవిడ్ 19 వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వైరస్ వ్యాప్తి క్రమంగా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కరోనా కేసులు నమోదు కావడం లేదు కానీ..

కరోనా మహమ్మారి యావత్ ప్రపంచాన్ని ఎంతలా అతలాకుతలం చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కంటికి కనిపించని ఓ సూక్ష్మజీవి అగ్ర రాజ్యాలను గడగడలాడించింది. ఆర్థికంగా శక్తివంతమైన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది. ప్రతీ రంగంలో కరోనా కారణంగా నష్టాలు వచ్చాయి. ఇక కరోనా కారణంగా ఎంత మంది మరణించారో లెక్కలు కూడా. ప్రపంచవ్యాప్తంగా ప్రజుల పిట్టల్లా రాలిపోయారు.

మార్చురీలు వందలాది శవాలతో నిండిపోయాయి. స్మశాన వాటికల ముందు శవాలను లైన్‌లో పెట్టే దుస్థితి వచ్చింది. చరిత్ర ఎన్నడూ చూడని ఘోరమైన పరిస్థితులకు కారణంగా నిలిచిన కరోనా మహమ్మారి.. ఆరోగ్యాలపై కూడా తీవ్ర దుష్ప్రభావాలను చూపింది. ఇక కోవిడ్ 19 వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వైరస్ వ్యాప్తి క్రమంగా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కరోనా కేసులు నమోదు కావడం లేదు కానీ.. ఇటీవల భారత్‌లో జరుగుతోన్న కొన్ని ఆకస్మిక మరణాలు మరోసారి ఆందోళన కలిగించింది. గత కొన్ని రోజుల నుంచి దేశంలో యువత పెద్ద ఎత్తున మరణిస్తుండడం నిపుణులును సైతం ఆందోళనకు గురి చేసింది. అప్పటి వరకు సంతోషంగా ఉన్న వ్యక్తి ఒక్కసారి కుప్పకూలిన సంఘటనలు వైరల్‌గా మారాయి. యువత గుండెపోటుతో మరణించిన వీడియోలు సైతం నెట్టింట ట్రెండ్ అయ్యాయి. ఇదిలా ఉంటే కోవిడ్ 19 వ్యాక్సినేషన్ వల్లే ఈ ఆకస్మిక మరణాలు సంభవించాయని కొందరు ప్రచారం చేయడం మొదలు పెట్టారు. అయితే ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉందన్న విషయంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎమ్ఆర్) ఓ అధ్యయనం నిర్వహించింది. యువకుల్లో ఆకస్మిక మరణాలకు, కోవిడ్ 19 వ్యాక్సినేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఈ అధ్యయంలో ఏతలింది. ఆసుపత్రిలో చేరే స్థాయిలో కరోనా సోకడం, కుటుంబ చరిత్రతో పాటు జీవనశైలిలో మార్పులే యువకుల్లో ఆకస్మిక మరణాలకు కారణమని ఐసీఎమ్ఆర్ పేర్కొంది. దీంతో ఆకస్మిక మరణాలకు, వ్యాక్సినేషన్‌కు ఎలాంటి



# ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# మగాళ్లు శృంగారం చేయకండి : చిన్మయి శ్రీపాద

చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలీటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హెూమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. “మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి” అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.



# మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ

తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. “చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఆ తర్వాతే ఆయనకు ఎదురు తిరగడం మొదలుపెట్టాను. దాన్ని ఆయన తట్టుకోలేకపోయాడు. షూట్‌కు వచ్చి అందరిముందు నన్ను బాగా కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్‌డ్రెస్సర్ నాకెంతో సాయం చేసింది. నాతో ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని ఆమె గుర్తించింది. ఆమె నాకు ధైర్యం చెప్పింది. అలా మొదటిసారి 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు లైంగిక వేధింపులు గురించి బయటకు వచ్చి మాట్లాడా. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో మాకు తెలియదు. నేను కనుక్కోవాలనుకోలేదు. ఆ తర్వాత ఎప్పుడూ ఆయన్ని కలవలేదు. గతేడాది ఆయన మరణించాడని తెలిసినవాళ్లు చెప్పారు” అని ఖుష్బూ అన్నారు.



# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. “క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. ‘నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?’ అని అడిగా. ‘తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను’ అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది” అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. “దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను” అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.



# ఏడాదిలోనే మహేష్‌బాబు సినిమా

రాజమౌళితో సినిమా అంటే ఎంత పెద్ద స్టార్ అయినా సై అనాల్సిందే. ఆ కాంబినేషన్ ఫ్యాన్స్‌కు పండగ. అయితే హీరో మాత్రం మినిమం మూడేళ్లు మరో పని లేకుండా లాక్ అయిపోవాల్సిందే. జక్కన్నతో సినిమా అంటే మరో మూడేళ్లు అభిమాన హీరో తెరపై కనిపించడనే భయం అభిమానులకు ఉంటుంది. రాజమౌళితో సినిమా ఫిక్సయితే, మినిమం మూడు నాలుగేళ్లు ఆ సినిమాకే అంకితం అయిపోవాలి. పండగలకు, ఇతర సెలబ్రేషన్‌లకు ఫస్ట్ లుక్, టీజర్, గ్లింప్స్ అంటూ ఏ హడావిడి ఉండదు. హీరోలు కూడా జక్కన్న కండీషన్స్‌కు రెడీ అయిపోతారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళితో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది సూపర్‌స్టార్ ఫ్యాన్స్ అందరికీ సంబరమే. ఇప్పుడు మూడేళ్లు మహేశ్ జక్కన్న కాంపౌండ్‌లో లాక్ అయిపోయాడనే భయం వాళ్లలో ఉంటుంది. అయితే తాజాగా రామ్ చరణ్ మాటలు మహేష్ అభిమానుల చెవుల్లో అమృతం నింపినట్లయింది. ‘అన్నీ అనుకొన్నట్టు కుదిరితే.. ఏడాదిన్నరలో మహేష్ సినిమా వచ్చేస్తుంది’ అంటూ ‘గేమ్ ఛేంజర్’ ట్రైటర్ ఈవెంట్‌లో రామ్‌చరణ్ చెప్పారు. తను తెలిసి చెప్పాడో, తెలియక చెప్పాడో తెలీదు కానీ, ‘చరణ్ మాటలు నిజమైతే సూపర్‌గా ఉంటుంది’ అని ఫ్యాన్స్ దేవుళ్లను మొక్కేస్తున్నారు. అయితే చరణ్ మాటలను అంత లైట్ తీసుకోవలసిన పని లేదు. రాజమౌళి ప్లానింగ్ గురించి చరణ్‌కు బాగా తెలుసు. ‘బాహుబలి’, ‘ఆర్.ఆర్.ఆర్’ సినిమాల్లాగా మహేష్ సినిమా లేట్ కాకపోవొచ్చన్నది ఇన్ సైడ్ వర్గాల మాట. సినిమా థియేటర్లు ఈసారి రాజమౌళి ప్రీ ప్రొడక్షన్‌కి చాలా టైమ్ తీసుకున్నారు. ప్రొడక్షన్ మాత్రం చక చక పూర్తి చేయాలన్నది ఆయన ప్లాన్. నిజానికి లాక్ డౌన్ లేకపోతే ‘ఆర్.ఆర్.ఆర్’ కూడా చాలా త్వరగా పూర్తయ్యేది. కరోనా వల్ల ఆ సినిమా లేటయింది. 2026 చివర్లో మహేష్ ఎస్ఎస్ఎంబీ29 చిత్రాన్ని విడుదల చేయాలన్నది రాజమౌళి ప్లాన్. అయితే ఈ విషయాన్ని ఆయన బయటకు చెప్పడం లేదు. ఎందుకంటే ఓ రిలీజ్ డేట్ చెప్పడం, అది చేయి జారిపోవడం, మరో రిలీజ్ డేట్ ప్రకటించడం.. ఇలా కన్‌ఫ్యూజన్ సృష్టించడం జక్కన్నకు ఇష్టం లేదు. ‘ఆర్.ఆర్.ఆర్’కు రిలీజ్ డేట్లు చాలా మారాయి. ఈ సారి అలా కాకుండా ఉండాలనుకుంటున్నారు జక్కన్న. అంతే కాదు వీలైనంత లో ప్రొఫైల్‌గా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఎక్కడా ఈ సినిమా గురించి మాట్లాడటం లేదు.రాజమౌళి ఏ సినిమా మొదలుపెట్టినా ప్రెస్ మీట్ పెట్టి కథేంటో చెప్పడం అలవాటు. ఈ సారీ అదీ లేదు. ఎందుకంటే ఇప్పటికే సినిమా ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టేశారు.



# డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్

గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబోతుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు.సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. రేసీ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చాడు. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com